www.epaper.asthram.com

సామాన్యుడి అస్త్రం

తెలుగు దినపత్రిక

ఆదివారం 23 నవంబర్ 2025

సంగారెడ్డి సంచిక : 86 సంపుటి : 1 పేజీలు : 8 వెల : రూ. 5/-

## ఆల్ టైమ్ కనిష్ఠానికి రూపాయి..

## ఒక్కరోజే భారీగా పతనం

డాలర్ వద్ద భారత కరెన్సీ రూపాయి చారిత్రక కనిష్ఠానికి పతనమైంది. శుక్రవారం డాలర్ తో పోలిస్తే.. రూపాయి విలువ ఏకంగా 98 పైసలు నష్టపోయి..రూ.89.66 వద్ద ముగిసింది. రూపాయి విలువ 89 మార్క్‌ను దాటడం ఇదే తొలిసారి. 2022 ఫిబ్రవరి 24న రూపాయి 99 పైసలు నష్టపోయింది. గడిచిన మూడేళ్లలో ఎన్నడూలేని రీతిలో ఒక్కరోజులోనే రూపాయి 98 పైసలు నష్టపోయింది. ఏడాది కాలంలో ఇప్పటి వరకూ రూపాయి విలువ 4.6 శాతం మేర క్షీణించి.. ఆసియాలోనే అత్యంత బలహీనపడిన కరెన్సీగా నిలిచింది. దిగుమతిదారుల నుంచి డాలర్లకు ఒక్కసారిగా డిమాండ్ పెరగడం, అంతర్జాతీయ డాలర్ ఇండెక్స్ బలపడటం



## రంగంలోకి ఖర్గే

- మంత్రి పదవులపై సిద్ధూ, డికే వర్గాల మొండి పట్టు..
- సిద్ధూ క్యాబినెట్‌లో బెర్తులపై రెండు వర్గాల మధ్య సయోధ్య కుదరడం లేదు.
- క్యాబినెట్ బెర్తుల విషయంలో కన్ఫ్యూజన్‌కు తెరదించేందుకు అధిష్ఠానం జోక్యం చేసుకోవాలి

## ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులపై

# ధరాఘాతం

- ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక అందక కన్నీళ్లు!
- పెరిగిన ధరలతో బెంబేలెత్తిపోతున్న లబ్ధిదారులు
- పెరిగిన నిర్మాణ సామాగ్రి ధరలతో బెంబేలెత్తిపోతున్న లబ్ధిదారులు
- ట్రిప్పు ఇసుక కోసం రూ.10 వేలు చెల్లించాల్సి వస్తోందని ఆవేదన



హైదరాబాద్

దేవుడు కరుణించినప్పటికీ పూజారి కరుణించలేదన్న చందంగా మారింది ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారుల పరిస్థితి. నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకాన్ని అమలు చేస్తున్న విషయం తెలిసిందే. లబ్ధిదారులను ఎంపిక చేయడంతో వారు పనులను కూడా ప్రారంభించారు. ఇదే అదునుగా భావించి కొంతమంది వ్యాపారులు భవన నిర్మాణ ధరలను రెండింతలు పెంచేశారు. ఇసుక, ఇటుక ధరలు సామాన్యుడు కొనలేని విధంగా ఉన్నాయి. పెరిగిన నిర్మాణ సామాగ్రి ధరలకు భయపడి చాలా మంది ఇళ్లు - మిగతా 3లో



## విద్యా వ్యవస్థలో 'మార్పు' తేవాలన్నదే సంకల్పం

- కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్‌లో 'అగ్రగామి'గా తెలంగాణ
- యువతకు స్కిల్లింగ్, రీ- స్కిల్లింగ్, అప్ -స్కిల్లింగ్‌పై ఫోకస్
- జేఎన్టీయూహెచ్ గ్లోబల్ అల్యూమ్ని మీట్'లో మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్

విద్యా వ్యవస్థలో సమూల మార్పు తేవాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. నేటి మార్కెట్ అవసరాలకు అనుగుణంగా తెలంగాణ యువతను అత్యుత్తమ నైపుణ్యమున్న మానవ వనరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో స్కిల్లింగ్, రీ- స్కిల్లింగ్, అప్-స్కిల్లింగ్‌పై ప్రధానంగా దృష్టి సారించామన్నారు. - మిగతా 3లో




## సామ్రాట్ చౌదరికి కీలక హోంశాఖ

- నితీశ్ కుమార్‌ను పక్కన తప్పిస్తున్నారంటున్న విపక్షాలు
- సామ్రాట్ చౌదరికి హోంశాఖ అప్పగింతను స్వాగతించిన జేడీయూ నేతలు
- ముఖ్యమంత్రిని, జేడీయూను అణిచివేసేందుకేనంటున్న విపక్షాలు
- రాష్ట్రాన్ని బీజేపీ నియంత్రణలోకి తీసుకుందంటున్న కాంగ్రెస్, ఆర్జేడీ

## పంచాయతీ ఎన్నికలకు

# లైన్ క్లియర్

రిజర్వేషన్లపై జీవో విడుదల




- గ్రామ పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై ప్రభుత్వ జీవో
- 50 శాతానికి మించకుండా రిజర్వేషన్లు ఖరారు
- రొటేషన్ పద్ధతిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా రిజర్వేషన్లు
- 100 శాతం ఎస్టీ జనాభా ఉన్న గ్రామాల్లో అన్ని స్థానాలు వారికే



## లైసెన్స్, ఓవర్ లోడ్.. తనిఖీలు ముమ్మరం చేయండి

- మంత్రి పొన్నం ప్రభాకర్
- 'ఇటీవల రవాణా శాఖలో 33 జిల్లా స్థాయి బృందాలు, మూడు రాష్ట్రస్థాయి ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాల ఏర్పాటు
- రోడ్డు ప్రమాదాలు ఓవర్ లోడ్ వల్లే అధికంగా జరుగుతుండడంతో దాని మీద అధికారులు ఎక్కువగా దృష్టి సారించాలి

3వ


## తెలంగాణలో తొమ్మిది మంది నాన్ క్యాడర్ ఎస్పీల బదిలీ

- ఈ మేరకు ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ ఉత్తర్వులు జారీ
- త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ప్రభుత్వం ఉన్నతాధికారుల బదిలీలు




## ప్రపంచ అభివృద్ధికి కొత్త దారి!

- జీ20 వేదికగా ప్రధాని మోదీ 4 కీలక ప్రతిపాదనలు..
- జీ20 సదస్సులో ప్రధాని మోదీ ప్రసంగం
- సాంప్రదాయ విజ్ఞానం కోసం 'గ్లోబల్ ట్రెడిషనల్ నాలెడ్జ్ రిపాజిటరీ' ఏర్పాటుకు సూచన
- ఆఫ్రికాలో 10 లక్షల మంది శిక్షకుల తయారీకి ప్రత్యేక కార్యక్రమం
- డ్రగ్స్-టెర్రర్ నెట్‌వర్క్‌పై ఉమ్మడి పోరుకు ప్రపంచ దేశాలకు పిలుపు
- ఆరోగ్య అత్యవసర సేవల కోసం గ్లోబల్ రెస్పాన్స్ టీమ్ ఏర్పాటుకు ప్రతిపాదన



## ప్రజా సంక్షేమం కోసం

# పాటుపడాలి

- 'ఈ నిర్ణయం వెనుక వేలకోట్లు చేతులు మారే ప్రమాదం ఉంది'
- అప్పు చేసి పప్పు కూడు పెడుతున్నారు
- గత ప్రభుత్వం చేసిన తప్పులే రేవంత్ ప్రభుత్వం చేస్తోంది
- గతంలో సెంట్రల్ యూనివర్సిటీ భూములు అమ్మాలనుకున్నారు
- కోర్టు ప్రమేయంతో అడ్డుకట్ట పడింది

ఢిల్లీ

తెలంగాణ రాష్ట్రాన్ని రేవంత్ ప్రభుత్వం అప్పుల్లోకి నెట్టిందని బీజేపీ ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ విమర్శించారు. అప్పు చేసి పప్పు కూడు పెడుతున్నారని, గత ప్రభుత్వం చేసిన తప్పులే రేవంత్ ప్రభుత్వం చేస్తోందని మండిపడ్డారు,. బావితరాలకు భవిష్యత్ లేకుండా భూములు బడా బాబులకు కట్టబెడుతున్నారని ధ్వజమెత్తారు. ' గతంలో సెంట్రల్ యూనివర్సిటీ భూములు అమ్మాలనుకున్నారు. కోర్టు ప్రమేయంతో అడ్డుకట్ట పడింది. హైదరాబాద్ ఇండ్రస్టియల్ ల్యాండ్స్ - మిగతా 3లో

## కవులు, కళాకారులను

# ఆదుకుంటున్నాం

- అందెశ్రీ కోహినూర్ వజ్రం లాంటివారు
- కవులు, కళాకారుల్లో అందెశ్రీ కోహినూర్ వజ్రం లాంటివారు
- రవీంద్ర భారతిలో అందెశ్రీ సంతాప సభ
- కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఎం రేవంత్‌రెడ్డి, పలువురు ప్రముఖులు
- గత పాలకులు అందెశ్రీ గీతంపై కుట్రలు చేశారని మండిపడ్డ సీఎం
- అందెశ్రీ నాకు అత్యంత ఆప్తుడు



హైదరాబాద్

అందెశ్రీ పాట లేకుండా తెలంగాణ ఉద్యమంలో ఒక్క సభ కూడా జరగలేదని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కానీ తెలంగాణ సాకారమైన తర్వాత పదేళ్లపాటు జయజయహే తెలంగాణ పాట మూగబోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన అందెశ్రీ సంతాప సభకు సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అందెశ్రీ చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం ప్రసంగించారు. గత పాలకులు అందెశ్రీ గీతంపై కుట్రలు చేశారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన వారిని కనుమరుగు చేసే ప్రయత్నం జరిగిందన్నారు. ఉద్యమానికి కవులు, కళాకారులు - మిగతా 3లో

# ప్రపంచ అభివృద్ధికి కొత్త దారి!

దక్షిణాఫ్రికాలోని జొహాన్నెస్‌బర్గ్‌లో శనివారం ప్రారంభమైన జీ20 దేశాధినేతల శిఖరాగ్ర సదస్సులో భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రపంచానికి సరికొత్త మార్గాన్ని నిర్దేశించారు. ప్రారంభ సెషన్‌లో ప్రసంగించిన ఆయన.. ప్రపంచ అభివృద్ధి ప్రమాణాలను పునఃపరిశీలించాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. సమ్మిళిత, సుస్థిర వృద్ధి లక్ష్యంగా పలు కీలకమైన, వినూత్నమైన నాలుగు కార్యక్రమాలను ప్రతిపాదిం చారు. ఆఫ్రికా ఖండం తొలిసారిగా జీ20 సదస్సుకు ఆతిథ్యం ఇస్తున్న తరుణంలో, అభివృద్ధికి కొత్త నిర్వచనం ఇవ్వడానికి ఇదే సరైన సమయమని ఆయన అభిప్రాయపడ్డారు. 'సమ్మిళిత, సుస్థిర ఆర్థిక వృద్ధి' అనే అంశంపై జరిగిన ఈ సెషన్‌లో మోదీ మాట్లాడుతూ, భారతదేశపు ప్రాచీన నాగరికతా విలువలు, ముఖ్యంగా ఏకాత్మ మానవతావాదం ప్రపంచానికి ఒక మార్గాన్ని చూపగలవని అన్నారు. అనంతరం తన ప్రసంగంలోని ముఖ్యాంశాలను 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు.




**నాలుగు ప్రతిపాదనలు ఇవే...!**

ప్రపంచ అభివృద్ధికి సంబంధించి నాలుగు వినూత్నమైన ప్రతిపాదనలను ఆయన ప్రపంచ దేశాల ముందు ఉంచారు. ప్రపంచ అభివృద్ధి పారామీటర్లను పునఃసమీక్షించి, సమ్మిళిత, సుస్థిర వృద్ధిపై దృష్టి పెట్టాల్సిన సమయం ఇదేనని మోదీ పిలుపునిచ్చారు. మొదటి ప్రతిపాదనగా, జీ20 ఆధ్వర్యంలో 'గ్లోబల్ ట్రెడిషనల్ నాలెడ్జ్ రిపాజిటరీ'ని ఏర్పాటు చేయాలని మోదీ సూచించారు. పర్యావరణ అనుకూల, సాంస్కృతిక జీవన విధానాలను పరిరక్షించే సాంప్రదాయ విజ్ఞానాన్ని భవిష్యత్ తరాలకు అందించేందుకు ఇది ఉపయోగ పడుతుందని వివరించారు. దీనికి భారతీయ విజ్ఞాన వ్యవస్థ ప్రాతిపదికగా నిలుస్తుందని తెలిపారు. రెండో కీలక ప్రతిపాదనగా, ఆఫ్రికా అభివృద్ధికి 'జీ20-ఆఫ్రికా స్కిల్స్ మల్టిప్లయర్ ఇనిషియేటివ్'ను ప్రధాని ప్రకటించారు. ఈ కార్యక్రమం ద్వారా రాబోయే దశాబ్దంలో ఆఫ్రికాలో 10 లక్షల మంది సర్టిఫైడ్ శిక్షకులను తయారు చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు. ప్రపంచ పురోగతికి ఆఫ్రికా అభివృద్ధి చాలా కీలకమని ఆయన స్పష్టం చేశారు. అలాగే, డ్రగ్స్-టెర్రర్ సంబంధాలను ఎదుర్కోవడంపై మరో ముఖ్యమైన ప్రతిపాదన చేశారు. ఫెంటానిల్ వంటి ప్రమాదకరమైన సింథటిక్ డ్రగ్స్ వ్యాప్తిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ అక్రమ రవాణాను అడ్డుకోవడానికి, ఉగ్రవాదానికి నిధులు అంద కుండా చేయడానికి జీ20 దేశాలన్నీ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. చివరగా, 'జీ20 గ్లోబల్ హెల్త్‌కేర్ రెస్పాన్స్ టీమ్'ను ఏర్పాటు చేయాలని మోదీ సూచించారు. ఆరోగ్య అత్యవసర పరిస్థితులు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో వేగంగా స్పందించేందుకు జీ20 దేశాల వైద్య నిపుణులతో ఈ బృందాలను సిద్ధంగా ఉంచాలని ఆయన అభిప్రాయపడ్డారు.

# సామ్రాట్ చౌదరికి కీలక హోంశాఖ...

బీహార్ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ దాదాపు 20 ఏళ్లుగా తన ఆధీనంలో ఉంచుకున్న హోంశాఖను తొలిసారిగా ఉప ముఖ్యమంత్రి, బీజేపీ ఎమ్మెల్యే సామ్రాట్ చౌదరికి కేటాయించారు. ఈ నిర్ణయం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. హోంశాఖను బీజేపీ నాయకుడికి అప్పగించడంపై ప్రతిపక్ష ఆర్జేడీ, కాంగ్రెస్ పార్టీలు విమర్శలు గుప్పిస్తున్నాయి. నితీశ్ కుమార్ రెండు దశాబ్దాలలో మొదటిసారిగా ఈ కీలక శాఖను మరొకరికి అప్పగించడం గమనార్హం. హోంశాఖ బీజేపీ నాయకుడి చేతికి వెళ్లడంతో, కేంద్రంలోని బీజేపీ రాష్ట్ర వ్యవహారాలను మరింతగా నియంత్రిస్తుందని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. సామ్రాట్ చౌదరికి హోంశాఖ అప్పగించడం సముచితమైన నిర్ణయమని, ఆయన సమర్థుడని జేడీయూ నేత, మంత్రి అశోక్ చౌదరి అన్నారు. ఆయన వివిధ మంత్రిత్వ శాఖలను సమన్వయం చేసుకుని ముందుకు సాగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. నితీశ్ కుమార్ ఎంతో ఆలోచించిన తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నారని ఆయన పేర్కొన్నారు.



**ముఖ్యమంత్రిని అణిచివేసేందుకే...**

ప్రతిపక్ష కూటమి మహాఘట్‌బంధన్‌లోని పార్టీలు మాత్రం ఈ నిర్ణయాన్ని తీవ్రంగా విమర్శిస్తున్నాయి. సామ్రాట్ చౌదరికి హోంశాఖ ఇవ్వడం వెనుక జేడీయూను బలహీనపరచడం, ముఖ్యమంత్రిని అణిచివేయడం బీజేపీ లక్ష్యమని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. సామ్రాట్ చౌదరికి కీలక శాఖను అప్పగించడమంటే నితీశ్ కుమార్‌ను క్రమంగా పక్కకు తప్పించడమేనని విపక్షాలు విమర్శిస్తున్నాయి. ఆర్జేడీ అధికార ప్రతినిధి మృత్యుంజయ్ తివారి మాట్లాడుతూ, బీజేపీ నితీశ్ కుమార్‌ను కేవలం ముఖ్యమంత్రి కుర్చీలో మాత్రమే కూర్చుండబెట్టిందని, వాస్తవానికి పాలనను వారే చేస్తున్నారని ఆరోపించారు. హోంశాఖను సామ్రాట్ చౌదరికి అప్పగించడం ద్వారా ఇది స్పష్టమైందని ఆయన అన్నారు. నితీశ్ కుమార్ స్థానం ఇప్పుడు ప్రమాదంలో ఉందని, ఆయన పార్టీ కూడా పతనం అంచున ఉందని ఆయన హెచ్చరించారు. నితీశ్ కుమార్‌ను ఆయన సొంత ప్రభుత్వంలోనే పక్కకు నెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని కాంగ్రెస్ అధికార ప్రతినిధు సురేంద్ర రాజ్‌పుత్ ఆరోపించారు. తాజా చర్యల ద్వారా బీజేపీ బీహార్ మంత్రివర్గాన్ని తన నియంత్రణలోకి తీసుకుందని ఆయన అన్నారు. ఇదిలా ఉండగా, బీహార్‌లో బీజేపీ చేతికి హోంశాఖ రావడంతో ఉత్తరప్రదేశ్ తరహా పాలనను కొందరు ఆశిస్తున్నారు.

# వీడిన క్యాష్ వ్యాన్ దోపిడీ మిస్టరీ..
# ముగ్గురు అరెస్ట్, రూ.5.76 కోట్లు స్వాధీనం

**బెంగళూరు:** బ్యాంకు నుంచి డబ్బు తరలిస్తున్న క్యాష్ వ్యాన్ దోపిడీ మిస్టరీ వీడింది. దర్యాప్తు చేసిన పోలీసులు ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. దోచుకున్న రూ.7.11 కోట్లలో రూ.5.76 కోట్లు రికవరీ చేశారు. (%దీవఅస్త్రుఖశ్రీబతీబ ఝుంష్ట్ర-ఖుఅ ఎవఅర్%) కర్ణాటక రాజధాని బెంగళూరులో జరిగిన ఈ సంఘటన కలకలం రేపింది. నవంబర్ 18న మధ్యాహ్నం 12.48 గంటల సమయంలో ఒక బ్యాంకు బ్రాంచ్ నుంచి రూ.7.11 కోట్లు తరలిస్తున్న సీఎంఎస్ క్యాష్ వ్యాన్‌ను జయనగర్ డైరీ సర్కిల్ సమీపంలోని అశోక పిల్లర్ వద్ద కొందరు వ్యక్తులు అడ్డుకున్నారు. 'ప్రభుత్వ వాహనం' స్టిక్కర్ ఉన్న వాహనంలో వచ్చిన ఆ వ్యక్తులు ఆర్బీఐ అధికారులుగా నమ్మించారు. వ్యాన్ సిబ్బందిని గన్‌తో బెదిరించారు. డబ్బుకు సంబంధించిన పత్రాలను ధృవీకరించాల్సి ఉన్నదని పేర్కొన్నారు. సిబ్బందితోపాటు క్యాష్ బాక్సులను తమ వాహనంలోకి ఎక్కించారు. మార్గమధ్యలో వ్యాన్ సిబ్బందిని దించేసి రూ.7.11 కోట్ల డబ్బుతో పారిపోయారు. కాగా, బెంగళూరులో సంచలనం రేపిన ఈ సంఘటనపై దర్యాప్తు కోసం పోలీస్ బృందాలను ఏర్పాటు చేశారు. కర్ణాటక, తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, గోవాలో 30 మందికి పైగా అనుమానితులను విచారించారు. చివరకు సీఎంఎస్ సంస్థకు చెందిన వారే ఈ దోపిడీకి పాల్పడినట్లు దర్యాప్తులో పోలీసులు తెలుసుకున్నారు. ఆ కంపెనీ వాహనాల కదలికలకు బాధ్యత వహించే ఇన్‌ఛార్జ్, ఆ సంస్థ ఆపరేషన్స్ గురించి బాగా తెలిసిన మాజీ ఉద్యోగి, గ్రౌండ్ సపోర్ట్, ఇంటెలిజెన్స్ సమాచారం ఇచ్చిన గోవిందపుర పోలీస్ స్టేషన్‌కు చెందిన పోలీస్ కానిస్టేబుల్‌ను అరెస్ట్ చేశారు. సీఎంఎస్ సంస్థ లాజిస్టిక్స్ హ్యాండ్లర్లు, స్పాటర్లు, డబ్బు తరలింపుదారులతో సహా 6 నుంచి 8 మంది వ్యక్తులు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. మరోవైపు క్యాష్ వ్యాన్ దోపిడీ కోసం ఈ ముఠా మూడు నెలలుగా ప్లాన్ చేసి రెక్కీ నిర్వహించిందని బెంగళూరు పోలీస్ కమిషనర్ సీమంత్ కుమార్ సింగ్ తెలిపారు. రూ.5.76 కోట్లు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. అరెస్టైన ముగ్గురు నిందితులు బెంగళూరుకు చెందినవారని అన్నారు. ఇది తీవ్రమైన కేసు అని తెలిపారు. ఇలాంటిది మళ్ళీ జరుగకుండా ఉండేందుకు సీఎంఎస్ కంపెనీ అధిపతులను పిలిచినట్లు చెప్పారు. ఆర్బీఐ మార్గదర్శకాల ఉల్లంఘన, భద్రతా లోపాల గురించి వారితో చర్చించినట్లు వివరించారు. 60 గంటల్లో కేసు ఛేదించిన బెంగళూరు పోలీస్ బృందానికి రూ. 5 లక్షల నగదు బహుమతిని పోలీస్ కమిషనర్ అందజేశారు.




# మొన్న అలా! ఇవాళ ఇలా!!

సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం తాను గవర్నరు, రాష్ట్రపతి విధుల్లో వేలు పెట్టేది లేదని పరోక్షంగానైనా స్పష్టంగానే తెలియబర్చింది. రాష్ట్రపతి రిఫరెన్స్ ద్వారా అడిగిన ప్రశ్నలకు ఐదుగురు న్యాయమూర్తుల బెంచ్ తన అభిప్రాయాల్ని ఏకగ్రీవంగా వెలిబుచ్చింది. కొండొకచో కార్యనిర్వాహక వ్యవస్థ అధికారాన్నీ, వాదననూ బలపర్చింది. శాసన వ్యవస్థకు, కార్య నిర్వాహక వ్యవస్థకు నడుమ ఏర్పడగల వివాదానికి 'మీరూ మీరే చూసుకోండి గానీ నన్ను ఇన్వాల్వ్ చేయొద్దు' అన్న తరహాలో జవాబులిచ్చింది. ఈమధ్య గవర్నర్, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య వివాదాలు ఎక్కువవుతున్నాయి. కేంద్రంలో ఒక పార్టీ ప్రభుత్వం, రాష్ట్రంలో తస్మదీయ పార్టీ ప్రభుత్వం ఉన్నప్పుడు ఇలాంటి వివాదాలు వస్తున్నాయి. రాష్ట్ర శాసన సభ ఆమోదించిన బిల్లు గవర్నర్ సంతకం పెడితేనే చట్టంగా మారుతుంది. ఆయన సంతకం పెట్టాలి, లేదా తిప్పి పంపాలి లేదా రాష్ట్రపతి అభిప్రాయాన్ని కోరుతూ పంపాలి. ఇలా ఏదో ఒక నిర్ణయం ఎప్పటిలోగా తీసుకోవాలన్నది రాజ్యాంగం చెప్పలేదు. అది ఆధారం చేసుకొని కొంతమంది గవర్నర్లు ఎటూ తేల్చకుండా తీవ్ర జాప్యం చేస్తున్నారు. దాని వల్ల ప్రజలెన్నుకున్న రాష్ట్ర ప్రభుత్వం తాను చట్టాన్ని అందివ్వలేని స్థితిలో పడుతుంది. ఇలాంటి కేసుల్లో గతంలో సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చింది ఏమంటే మరీ జాప్యం చేసిన బిల్లుల్ని ఆటోమేటిక్‌గా ఆమోదం పొందినట్లు అనుకోవాలని! అయితే ఇప్పుడు అదే సుప్రీం కోర్టు అలా ఆటోమేటిక్ ఆమోదం (డీమ్డ్ అస్సెంట్) అన్నది రాజ్యాంగ బద్ధం కాదంది. అలాగే రాష్ట్రపతి, గవర్నర్ నిర్ణయం తీసుకోవడంపై ఎలాంటి గడువూ లేదంది. పైగా వారి నిర్ణయాలు న్యాయ సమీక్షకు అతీతం అని కూడా అభిప్రాయ పడింది. అయితే బిల్లులపై జాప్యం చెయ్యడం అన్యాయమని తోస్తే వాటిపై కాల పరిమితి పెట్టే అవకాశం కోర్టు తీసుకుంటుందని చెప్పింది. స్థూలంగా రాష్ట్రపతి, గవర్నర్‌ల అధికారాల పట్ల, కేంద్రం వాదన పట్ల సానుకూల ధోరణితో ఉంది తీర్పు.



## రంగంలోకి ఖర్గే




కర్ణాటకలో సీఎం మార్పుపై గత కొన్నాళ్లుగా సాగిన ఉత్కంఠకు తాత్కాలికంగా తెరపడినప్పటికీ.. ఇప్పుడు మరో కొత్త వివాదం మొదలైంది. సిద్ధూ క్యాబినెట్‌లో బెర్తులపై రెండు వర్గాల మధ్య సయోధ్య కుదరడం లేదు. కీలకమైన బెర్తుల కోసం రెండు వర్గాలు మొండిపట్టుతో ఉన్నాయి. దాంతో కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే రంగంలోకి దిగాల్సి వచ్చింది. సీఎం మార్పుపై ఉత్కంఠ వీడటంతో డీకే వర్గం ఎమ్మెల్యేలు అధిష్ఠానాన్ని కలువకుండా మీరు ఆపుతారా..? అన్న ప్రశ్నకు డీకే బదులిచ్చారు. తాను ఆపనని కరాఖండిగా చెప్పారు. అంతేగాక సీఎం సిద్ధరామయ్యకు గుడ్‌లక్ చెప్పారు. 'సిద్ధరామయ్య ఐదేళ్లు సీఎంగా కొనసాగాలి, గుడ్‌లక్' అని పేర్కొన్నారు. ఈ క్రమంలో సిద్ధరామయ్య పార్టీ చీఫ్ ఖర్గేకు లేఖ రాశారు. క్యాబినెట్ బెర్తుల విషయంలో కన్ఫ్యూజన్‌కు తెరదించేందుకు అధిష్ఠానం జోక్యం చేసుకోవాలని కోరారు. ఈ నేపథ్యంలో ఖర్గే బెంగళూరుకు చేరుకుని సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నారు

## 'ఎస్ఐఆర్ కోసం ఇంకెంత మంది చావాలి'
## పోల్ అధికారిణి ఆత్మహత్యపై బెంగాల్ సీఎం



పశ్చిమబెంగాల్‌లో ఎన్నికల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పని ఒత్తిడిని తట్టుకోలేక మరో అధికారిణి ఆత్మహత్యకు పాల్పడటంపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జి స్పందించారు. 'ఇంకెంత మంది ఎన్నికల అధికారులు చనిపోవాలి..' అని కేంద్ర ఎన్నికల సంఘాన్ని, ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నదియా జిల్లా శాస్త్రితలాలోని కృష్ణనగర్‌లో ఎస్ఐఆర్ పని ఒత్తిడిని తట్టుకోలేక రింకు తరఫ్‌దార్ అనే మహిళా అధికారిణి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ మేరకు రెండు పేజీల సూసైడ్ నోట్ కూడా రాశారు. గత బుధవారం కూడా ఇదే కారణంతో మరో మహిళా అధికారిణి కూడా ఆత్మహత్య చేసుకున్నారు. ఈ నేపథ్యంలో సీఎం మమతాబెనర్జి స్పందించారు. ఒక పద్ధతి అనేది లేకుండా రాష్ట్రంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేపట్టడం అధికారులపై పనిభారం పెంచుతోందని మమతాబెనర్జి మండిపడ్డారు. ఇప్పటికైనా కేంద్ర ఎన్నికల సంఘం తన ప్రయత్నాన్ని మానుకోకపోతే మరింత మంది అధికారులు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉన్నదని హెచ్చరించారు. కేంద్రం వెంటనే తన నిర్ణయాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

## దాదాపు రెండు దశాబ్దాల జ్ఞాపకం
## అసలా విమానం ఉన్నట్టే తెలియదు!




ఎయిరిండియాలో ఒక వింత సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఒక పాత బోయింగ్ 737-200 కార్గో విమానాన్ని 13 ఏళ్లుగా అసలు అలాంటి ఒక విమానం ఉందన్న విషయాన్నే మర్చిపోయింది. గత వారమే దీన్ని విక్రయించింది. మరి గత దశాబ్దంన్నర కాలంగా పట్టించుకోకుండా వదిలేసిన విమానం గురించి ఎలా తెలిసింది? ఎలా విక్రయించింది? "పాత విమానాలను అలా వదిలేయడం అసాధారణం కానప్పటికీ,ఇటీవలి దాకా ఇలాంటి విమానం ఒకటి ఉందీ అనేది తెలియదు! కాలక్రమేణా, అది జ్ఞాపకంగా మిగిలిపోయింది. కోల్‌కతా విమానాశ్రయంలోని రిమోట్ పార్కింగ్ బేలో ఉన్న దీని గురించి చెప్పి, దానిని తీసివేయమని అడిగినప్పుడు మాత్రమే వెలుగులోకి వచ్చింది! నిజంగా అది మనదేనా ధృవీకరించిన తర్వాత, విక్రయించాం అని ఎయిరిఇండియా సీఈవో కాంప్‌బెల్ విల్సన్ సిబ్బందికి పంపిన సందేశంలో చెప్పారు. గత 13 ఏళ్ల కోల్‌కతా విమానాశ్రయంలోని రిమోట్ పార్కింగ్ బేలో అలా పడి ఉంది. గత 13 ఏళ్లకు పైగా దీని ఉనికిని మరచిపోయింది సంస్థ ప్రైవేటీకరణ తర్వాత దాదాపు మూడు సంవత్సరాల తర్వస్థీ కార్గో విమానం బయటపడింది, అధికారులు టాటా గ్రూప్ కంపెనీని కోల్‌కతా విమానాశ్రయ ప్రాంగణం నుండి దానిని తీసివేయమని కోరారు. దీంతో ఈ విమానాన్ని సేల్ చేసింది ఎయిరిండియా. కాగా 2012లో తన కార్గో వ్యాపారాన్ని మూసివేసింది ఎయిరిండియా. గతంలో బోయింగ్ 737-200 కార్గో విమానాలను నిర్వహించింది. వ్యాపారాన్ని మూసి వేసిన నేపథ్యంలో ప్రస్తుతం కార్గో విమానాలను ఉపయోగించడం లేదు. విమాన ట్రాకింగ్ వెబ్‌సైట్ %జూశ్రీఖఅంజూశీవతీం.అవ్%లో అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం %ఖ-జునఎ% 43.2 సంవత్సరాల కంటే పాతది మరియు సెప్టెంబర్ 1982లో ఇండియన్ ఎయిర్‌లైన్స్‌కు డెలివరీ చేయబడింది. ఈ విమానాన్ని ఫిబ్రవరి 1998 లో అలయన్స్ ఎయిర్ లీజుకు తీసుకుంది. జూలై 2007లో ఇండియన్ ఎయిర్‌లైన్స్ సరుకు రవాణాకోసం దీన్ని ఉపయోగించారు. రెండు విమానయాన సంస్థల విలీనం తరువాత ఇది ఎయిరిండియాకు వచ్చింది.

# కవులు, కళాకారులను ఆదుకుంటున్నాం

-మొదటిపేజీ తరువాయి

ఇచ్చిన ఊపుతోనే తెలంగాణ సాకారమైందని ఆయన అభిప్రాయపడ్డారు. ఎన్నడూ బడికి వెళ్లని అందెశ్రీ అద్భుతమైన జయజయహే తెలంగాణ పాట రాశారని కొనియాడారు. కవులు కళాకారుల్లో అందెశ్రీ కోహినూర్ వజ్రం లాంటివారని రేవంత్‌రెడ్డి అభివర్ణించారు.

**తెలంగాణ ప్రజలు చైతన్యవంతులు**

తెలంగాణ సమాజం చైతన్యవంతమైనదని రేవంత్ రెడ్డి తెలిపారు. ఇక్కడి ప్రజలు ఎంత అమాయకంగా కనిపిస్తారో అంత చైతన్యవంతులని వివరించారు. ఈ గడ్డమీద ప్రజలు అహంకారాన్ని, అధిపత్యాన్ని సహించలేరని సీఎం వివరించారు. నిరంకుశ పాలనను వ్యతిరేకిస్తూ ఎంతోమంది కళాకారులు తమ పాటలతో చైతన్యం కలిగించారన్నారు. మలిదశ ఉద్యమంలో కవులు, కళాకారులు కీలకపాత్ర పోషించారని వివరించారు. ఉద్యమానికి కవులు, కళాకారులు ఇచ్చిన ఊపుతోనే తెలంగాణ సాకారమైందని రేవంత్ అభిప్రాయపడ్డారు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన వారిని కనుమరుగు చేసే ప్రయత్నం జరిగిందన్నారు. రాచరికం, ఆధిపత్యం హద్దు మీరినప్పుడు కవులు, కళాకారులు తమ గొంగడి దుమ్ము దులిపి పోరాటంలోకి దూకారు. నిజాంకు వ్యతిరేకంగా బండి యాదగిరి బండెనక బండి కట్టి అని గళం విప్పితే సర్కార్ పీఠం కదిలింది.. సమైక్యవాదాలకు వ్యతిరేకంగా గద్దర్, గూడా అంజన్న, అందెశ్రీ, గోరేటి వెంకన్న తెలంగాణ విముక్తి కోసం మలిదశ ఉద్యమానికి పునాదులు వేశారు.. బడి మొహం ఎరుగని అందెశ్రీ జయ జయ హే తెలంగాణ పాట రాసి స్ఫూర్తిని నింపారు. ప్రతి తెలంగాణ గుండెకు జయ జయహే తెలంగాణ పాటను అందెశ్రీ చేర్చారు.

కవి రాసే పెన్నుల మీద మన్ను కప్పితే అవి గన్నులై మొలకెత్తుతాయ్.. మీ గడీలను కుప్పకూలుస్తాయ్ అన్న నినాదాన్ని అందెశ్రీ నిజం చేశారని రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రజలు కోరుకున్న జయ జయహే తెలంగాణను రాష్ట్ర గీతంగా ప్రకటించడమే కాకుండా ప్రతి బడిలో పాడాలి, పాఠ్యపుస్తకాల్లో రాయాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఆయన వెల్లడించారు.

"జయజయహే తెలంగాణ ముక్కోటి గొంతుకలను ఏకం చేసి ఈ తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున నడిపితేనే రాష్ట్ర కల నిజమైంది. ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీలనే కాదు, ప్రపంచంలో ఏ మూలన ఉన్నా తెలంగాణ గుండెకు జయజయహే తెలంగాణ చేర్చి ఒక ఉద్యమ స్ఫూర్తిని రగిల్చిన గొప్ప తెలంగాణ బిడ్డ అందెశ్రీ. బడి ముఖమే చూడని సహజకవి ఆయన. ప్రతి బడిలో ఈనాడు జయజయహే తెలంగాణ తెలంగాణ పాడుకునేంత గొప్ప ప్రభావాన్ని ఈ సమాజానికి అందించారు"– రేవంత్? రెడ్డి, సీఎం

**కవులు, కళాకారులను ఆదుకుంటున్నాం**

తమ ప్రభుత్వం వచ్చాకే జయజయహే తెలంగాణ పాటను రాష్ట్రగీతంగా ప్రకటించామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఇవాళ ప్రతి పుస్తకంలో మొదటి పేజీలో జయజయహే తెలంగాణ పాట కనిపిస్తోందని వివరించారు. ఉద్యమంలో అందరం పాడిన పాట, ప్రజలు మెచ్చిన పాటనే రాష్ట్ర గీతంగా ప్రకటించామని రేవంత్ రెడ్డి తెలిపారు. అందెశ్రీ, గద్దర్ కుటుంబాలను ఈ ప్రభుత్వం ఆదుకుంటోందని ఆయన వివరించారు. తెలంగాణకు చెందిన 9 మంది కవులు, కళాకారులను గౌరవించామని ఆయన తెలిపారు. 9 మంది కవులు, కళాకారులకు 300 గజాల ఇంటిస్థలం ఇచ్చామన్నారు. ఎస్సీ వర్గీకరణను అమలు చేసిన తొలిరాష్ట్రం తెలంగాణ అని రేవంత్ రెడ్డి వివరించారు. చదువుల్లోనే కాకుండా ఉద్యోగాలు, రాజకీయాల్లోనూ ఎస్సీల ప్రాతినిధ్యం పెరగాలని ఆయన ఆకాంక్షించారు. మంత్రివర్గంలోనూ ఎస్సీలకు సముచిత ప్రాధాన్యం ఇచ్చామని గుర్తుచేశారు.

# ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులపై ధరాఘాతం

-మొదటిపేజీ తరువాయి

నిర్మించుకోవడానికి వెనుకాడుతున్నారు.

**ట్రిప్పునకు రూ.6వేలు :** సూర్యాపేట జిల్లా నూతనకల్ మండలంలోని పాతర్లపహాడ్‌కు చెందిన ఇళ్లపథకం లబ్ధిదారులకు గుండ్లసింగారం పాలేరు యేరు మూడు కిలోమీటర్ల దూరం ఉంటుంది. ఇసుక బుక్ చేసుకుంటే ట్రిప్పునకు రూ.6వేలు చెల్లించాల్సి వస్తోంది. దీంతో అంత ఖర్చు చేసే స్థోమత లేక ఎడ్లబండికి మరమ్మతు చేయించి కుమారుడు, అల్లుడు సహాయంతో తిప్పలు పడుతూనే ఇసుకను తీసుకెళుతున్నారు.

**నియంత్రణ కమిటీలు నిస్తేజం :** పేదలకు రూ.5 లక్షలతో పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించి ఇళ్ల పథకాన్ని 2024 మార్చిలో తీసుకొచ్చింది. ఇంటి నిర్మాణ సామాగ్రి ధరలు అమాతం పెరిగిన కారణంగా సామాన్యుడు ఇళ్లు నిర్మించుకోవాలంటేనే భయపడుతున్నాడు. ముగ్గు పోయడం నుంచి గృహ ప్రవేశం వరకు ధరల బాదుడే కనిపిస్తోంది. ధరల నియంత్రణ కమిటీలు కళ్లప్పగించి చోద్యం చూస్తున్నాయని లబ్ధిదారులు వాపోతున్నారు.

మరోవైపు వాగులు, యేర్లు నిండుగా ప్రవహిస్తుండటంతో ఇసుక లభించడం కష్టసాధ్యంగా మారింది. అందుబాటులో ఉన్న ఇసుకకు మరింత డిమాండ్ పెరిగింది. ఒక ట్రిప్పు ఇసుకను రూ.10వేల చొప్పున కొనుగోలు చేయకతప్పని పరిస్థితి ఏర్పడుతోంది. ఇక ఇటుకబట్టీ యజమానులు ట్రాక్టరు ట్రిప్పునకు రూ.19వేల వరకు పెంచేయడం వల్ల లబ్ధిదారులు బెంబేలెత్తిపోతున్నారు.

**రెండింతలు పెరిగాయి :** 'పేదలకు నీడ కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం రూ.5లక్షలతో ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రవేశపెట్టింది. ఇదే అదునుగా వ్యాపారులు నిర్మాణ సామగ్రి ధరలను అమాంతం రెండింతలు పెంచారు. ఇది సామాన్యులకు భారంగా మారింది. ముఖ్యంగా ఇటుక, ఇసుక కొరత తీవ్రంగా ఉంది. ట్రిప్పు ఇసుక రూ.10వేలు, ఎర్ర ఇటుక రూ.19వేల చొప్పున వెచ్చించాల్సి వచ్చింది' గుంజలూరుకు చెందిన(చివ్వేంల) మొలుగూరి అనిల్ అనే వ్యక్తి ఆవేదన వ్యక్తం చేశారు.

**ట్రాక్టరు ట్రిప్పునకు ధరలు(రూ.లలో) సుమారుగా**

| వివరం | ఏడాది కిందట | ప్రస్తుతం |
|---|---|---|
| ఇసుక | రూ. 5,000 | రూ.10,000 |
| ఇటుక | రూ. 12,000 | రూ.19,000 |

**ధరల నియంత్రణకు కమిటీ**

తహసీల్దార్ అధ్యక్షతన ప్రతి మండలంలో ధరల నియంత్రణ (మానిటరింగ్) కమిటీని ఏర్పాటు చేశామని సూర్యాపేట జిల్లా గృహనిర్మాణశాఖ పీడీ సిద్ధార్థ వెల్లడించారు. ఈ కమిటీ ఇంటి నిర్మాణ సామగ్రిని సరఫరా చేసే వారికి నోటీసులు అందించి ధరలను నియంత్రిస్తుందని ఆయన తెలిపారు.

**ఇందిరమ్మ ఇళ్ల ఫిర్యాదుల టోల్ ఫ్రీ నెంబర్**

ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించిన ఫిర్యాదుల కోసం కాల్ సెంటర్లను రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ నెల 11వ తేదీన ప్రారంభించింది. ఇళ్ల పథకం లబ్ధిదారులకు ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే ఆదివారం మినహా మిగతా రోజుల్లో 18005995991 ఈ టోల్?ఫ్రీ నంబర్?కు సంప్రదించి ఫిర్యాదు చేయొచ్చు.

# తగ్గిన భూముల ధరలు... కొనేందుకు 'నో' చెబుతున్న రియల్టర్లు

**నిజామాబాద్ :** కామారెడ్డి జిల్లాలో 'భూమ్' దందా ఒక్కసారిగా విలవిలా పడింది. ఏడాది క్రితం అత్యధిక ధరలతో అమ్ముడు పోయిన భూముల అమాంతంగా పడిపోవడంతో రియల్ వ్యాపారులు ఆర్థికంగా చతికిలబడ్డారు. మధ్యవర్తిత్తంగా కొనుగోలు చేసిన భూములు అమ్ముడుపోకపోవడంతో తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారు. ఏడాది క్రితం కోట్ల లోపలికిన భూముల ధర ప్రస్తుతం 40 శాతానికి తగ్గిపోవడంతో అనుకోవాలంటే అసలుకే నష్టం వస్తుందన్న ఆందోళన కలుగుతోంది. వ్యవసాయ భూములే కాకుండా ప్లాట్ల ధరలు కూడా తగ్గుముఖం పట్టడంతో రియల్ వ్యాపారులు తమ దందాను మూసుకునే పరిస్థితి ఏర్పడింది. మరి కొందరు వ్యాపారులైతే వడ్డీలు కట్టలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. గతంలో జోరుగా సాగిన భూమ్ దందాతో ఆర్థికంగా బాగా స్థిరపడ్డ వ్యాపారులు తాజా పరిస్థితులతో కూడబెట్టుకున్న సొమ్మును వదులు కునే దుస్థితి ఏర్పడింది. టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు భూముల ధరలు అమాంతంగా ఆకాశానంటాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక భూముల ధరలపై తీవ్ర ప్రభావం పడింది. ధరలు తగ్గుముఖం పట్టడంతో భూములు ప్లాట్లు అమ్ముకునేవారు ముందుకు రాకపోవడంతో రియల్ వ్యాపారానికి బ్రేక్ పడింది. కామారెడ్డి జిల్లా కేంద్రంతో పాటు బాన్సువాడ ఎల్లారెడ్డి పిట్లం బీర్కూర్ మదనూర్ జుక్కల్ ప్రాంతాల్లో భూముల ధరలకు రెక్కలు వచ్చాయి. ఎకరం భూమి కోటి రూపాయలకు పైగా ధర పలుకుతుంది. ప్లాట్ల ధరలైతే గజానికి పదివేల నుండి 25 వేల రూపాయల వరకు ధర పలుకుతుంది. రోడ్ సైడ్ ప్లాట్ లకు ధర ఊహించే విధంగా పెంచేస్తున్నారు. పట్టణాలు మండల కేంద్రాలు ది నదినాభివృద్ధి చెందడంతో స్థలం ధరలు కూడా అడ్డగోలుగా పెరుగుతూ వస్తున్నాయి. ఆర్థికంగా పరిపుష్టి ఉంటే తప్ప వ్యవసాయ భూములు, ప్లాట్లు కొనుగోలు చేసే పరిస్థితి లేదు. మరికొన్ని చోట్ల గతంలో ఉన్న ధరలు ప్రస్తుతం కనిపించడం లేదు. ఒక్కసారిగా భూముల ధరలు పడిపోవడంతో అక్కడి వాసులు జాగల నమ్ముకోవాలంటేనే వెనుకడుగు వేస్తున్నారు. పట్టణాల వైశాల్యం పెరుగుతుం డడం సమీప గ్రామాలను పట్టణంలో చేర్చడంతో జాగా ధర లక్షల నుండి కోట్లలోకి పెరిగి పోయింది. జిల్లాలో ఎల్లారెడ్డి బాన్సువాడ



మున్సిపాలిటీగా మారడంతో భూముల ధరలపై ప్రభావం పడింది. ఫలితంగా భూముల అమ్మకాలు కొనుగోలు పూర్తిగా తగ్గుముఖం పట్టాయి. పదిమంది కలిసి రియల్ వ్యాపారంలో పెట్టుబడులు పెట్టేవారు. భూములను ప్లాట్లను కొనుగోలు చేసేటప్పుడు నామమాత్రంగా అడ్వాన్సులు చెల్లించి అట్టి వాటిని అధిక ధరలకు అమ్ముకొని సొమ్ము చేసుకునేవారు. వచ్చిన లాభాన్ని పదిమంది సమానంగా పంచుకునే పరిస్థితి ఉండేది. దీంతో రియల్ వ్యాపారం కొంతకాలం వరకు దండిగా నడిచింది. భూముల ధరలు ఆకాశాన్ని అంటడంతో విక్రయించేందుకు సిద్ధంగా ఉన్న కొనుగోలు చేసేందుకు ఎవరు ముందుకు రాకపోవడంతో మిన్నకుండు పోవాల్సి వస్తుంది. రియల్ దందాకు అడ్డు కట్టబడడంతో వ్యాపారాన్ని మానుకొని పరిస్థితి నెలకొందని పలువురు రియల్ వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేశారు. పలుచోట్ల కొనుగోలు చేసిన భూములు ప్లాట్లు కూడా అమ్ముడుపోకపోవడంతో చేసిన అప్పులకు వడ్డీలు తడిసీమొపై రియల్ వ్యాపారులు ముఖం చాటిసి పరిస్థితి కూడా నెలకొంది. మరికొందరైతే ఈ దందాలో ఇరుక్కుపోయి అరసత్వంగా వచ్చిన భూములు జాగాలను కూడా అమ్ముకొని అప్పులు కట్టే పరిస్థితి కూడా దాపరించింది. రియల్ వ్యాపారం కుదరవడంతో రిజిస్ట్రేషన్లు సైతం తగు ముఖం పట్టాయి. భూముల కొనుగోలు అమ్మకాలు లేకపోవడంతో రియల్ వ్యాపారులతో సందడిగా కనిపించే రిజిస్ట్రేషన్ ఆఫీసులు వేలవేల బోతున్నాయి. రియల్ వ్యాపారం జోరుగా సాగే రోజుల్లో కార్యాలయాలు కిక్కిరిసి కనిపించేవి. రిజిస్ట్రేషన్‌ల కోసం క్రయవిక్రియ దారులు కార్యాలయాల ముందు పడిగాపులు కాచి స్థితి ఉండేది. ప్రస్తుతం భూము లు ధరల ప్రభావం పడడంతో సామాన్యులు కొనుగోలు చేసేందుకు జంకుతుండడంతో రిజిస్ట్రేషన్ శాఖ అధికారులకు బిజీ తగ్గింది. జరుగుతున్న క్రయవిక్రయాలకు కొన్ని మాత్రమే రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని చెబుతున్నారు. ఇంతకుముందు 50 కి పైగా రిజిస్ట్రేషన్లు జరిగేవని, పది రిజిస్ట్రేషన్లు జరగాలంటేనే కష్టంగా ఉన్నట్లు వాపోతున్నారు. డాక్యుమెంటరీ ఫీజు, రిజిస్ట్రేషన్ ఫీజు తో కలిపి భారీగానే సొమ్ము సమకూరేది. అత్యధికంగా రెవిన్యూ అందించే శాఖ కార్యకలాపాలు తగ్గుముఖం పట్టడంతో ప్రభుత్వానికి, భారీగానే గండి పడుతుంది.

## విద్యా వ్యవస్థలో 'మార్పు' తేవాలన్నదే సంకల్పం

-మొదటిపేజీ తరువాయి

కూకట్ పల్లిలోని జేఎన్టీయూ హెచ్ ఆడిటోరియంలో శనివారం నిర్వహించిన 'జేఎన్టీయూహెచ్ గ్లోబల్ అల్యూమ్ని మీట్ – 2025'కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... తమ ప్రభుత్వం విద్య, వైద్యానికి అత్యధిక ప్రాధాన్య మిస్తోందని వివరించారు. క్వాంటం కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, ఏఐ తదితర కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్ లో తెలంగాణను అగ్రగామిగా నిలిపేలా 'ఎకో సిస్టం'ను అభివృద్ధి చేస్తున్నామన్నారు. 'ఏఐ'లో బెంచ్ మార్క్‌ను సెట్ చేసేలా అంతర్జాతీయ నిపుణుల భాగస్వామ్యంతో త్వరలోనే 'తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్'ను అందుబాటులోకి తెస్తున్నామన్నారు. మనం జీవితంలో ఎంత ఎత్తుకు ఎదిగినా మూలాలను మరిచిపోవద్దని, సమాజానికి తిరిగి ఇవ్వడం కృతజ్ఞతతో కూడిన బాధ్యత అని అన్నారు. మనం మన విధులను సక్రమంగా నిర్వర్తించినప్పుడే ప్రశ్నించే అవకాశాన్ని పొందగలమన్నారు. జేఎన్టీయూహెచ్ లో ఏఐ, క్వాంటం కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీలో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్, ఇన్నోవేషన్ అండ్ రీసెర్చ్ ఫండింగ్, రీసెర్చ్ క్లస్టర్స్, ఇంటర్నేషనల్ మెంటార్ షిప్ నెట్ వర్క్, గ్లోబల్ అల్యూమ్ని కౌన్సిల్ ఏర్పాటు చేసేందుకు ముందుకు రావాలని పూర్వ విద్యార్థులను కోరారు. ఈ ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని రకాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. యువ ఇంజనీర్ల ఆలోచన విధానం మారాలని, ఉద్యోగార్థిగా కాకుండా పది మందికి ఉద్యోగాలిచ్చే స్థాయికి ఎదగాలని మార్గనిర్దేశం చేశారు. కేవలం పుస్తక జ్ఞానమే కాకుండా ప్రాక్టికల్, ప్రాబ్లం సాల్వింగ్ స్కిల్స్ ను పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఛైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టా రెడ్డి, జేఎన్టీయూహెచ్ వీసీ ప్రొఫెసర్ టి.కిషన్ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వెంకటేశ్వర రావు, రెక్టార్ డా.కె.విజయ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం కోసం పాటుపడాలి.

-మొదటిపేజీ తరువాయి

ట్రాన్స్ఫర్మేషన్ పాలసీ వెనుక పెద్ద కుంభకోణం ఉంది. క్యాబినేట్ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి. హైదరాబాద్ లోని పారిశ్రామిక వాడల్లోని స్థలాల కోసం ఎన్టీఆర్ స్టేడియం స్ఫూర్తితో ఉద్యమిస్తాం. మల్టిపుల్ జోన్‌లుగా మార్చేందుకు, ఎవరు అనుమతి ఇచ్చారు. భూములు లాక్కునే హక్కు ఎవరు ఇచ్చారు?, దీని వెనుక పెద్ద కుంభకోణం ఉందనిపిస్తోంది. ఈ నిర్ణయం వెనుక వేలకోట్లు చేతులు మారే ప్రమాదం ఉంది. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా, తెలంగాణ నుంచి కాంగ్రెస్‌కు కప్పం కడుతున్నారు. ప్రభుత్వానికి ముందు చూపు ఉందా, ఉన్నపుడే సర్దుకుందామని చూస్తున్నారు. ప్రజా సంక్షేమం కోసం పాటుపడాలి. ఎన్టీఆర్ స్టేడియంలో ఆనాడు కేసీఆర్ నిర్మాణం చేపట్టాలని ప్రయత్నం చేశారు. నేను అడ్డుకుని పోరాటం చేశాను ఇందిరాపార్క్ విషయంలోనూ ప్రయత్నం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు ప్రజల అవసరాల గురించి కాకుండా స్వప్రయోజనాల కోసం ప్రయత్నం చేస్తున్నారు. %ఎఎంఖ% మాస్టర్ ప్లాన్ పై పునఃసమీక్షించు జరగాలి. రైతులకు మేలు జరిగేలా నిర్ణయాలు జరగాలి. రాష్ట్ర క్యాబినేట్ నిర్ణయాన్ని పునఃసమీక్షించు కోవాలి. హైదరాబాద్‌ను కాంక్రీట్ జంగల్‌గా మారుస్తున్నారు. జూబ్లీహిల్స్ ఎన్నిక ఫలితాలపై సమీక్ష జరుగుతోంది. తెలంగాణలో మరిన్ని ఉపఎన్నికలు వచ్చే అవకాశం ఉంది. పార్టీ పిరాయించిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఉపఎన్నికలు రావడం ఖాయం. గెలుపుకోసం మేం ప్రయత్నం చేస్తాం. తెలంగాణలోనూ పార్టీకి మంచి రోజులు వస్తాయి. రానున్న శీతాకాల పార్లమెంట్ సమావేశాలు సజావుగా సాగేందుకు కాంగ్రెస్ సహా, ప్రతిపక్ష పార్టీలు సహకరించాలి. కొన్ని ప్రాజెక్టుల్లో రాష్ట్రం సహకరించడం లేదు. ఎంపీకి నోటీసు ఇచ్చిన విషయం నా దృష్టిలో లేదు' అని తెలిపారు.

## పంచాయతీ ఎన్నికలకు లైన్ క్లియర్

హైదరాబాద్

రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు తెలంగాణ ప్రభుత్వం మార్గం సుగమం చేసింది. సర్పంచ్‌లు, వార్డు సభ్యుల స్థానాలకు సంబంధించిన రిజర్వేషన్ల విధివిధానాలను ఖరారు చేస్తూ కీలకమైన జీవోను విడుదల చేసింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించకుండా ఉండేలా స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వం జారీ చేసిన తాజా ఉత్తర్వుల ప్రకారం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా రిజర్వేషన్లను రొటేషన్ పద్ధతిలో అమలు చేయనున్నారు. ఈ పద్ధతి ద్వారా అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలని అధికారులకు సూచించింది. ఈ జీవోలో గిరిజన గ్రామాలకు సంబంధించి ఒక ప్రత్యేక నిబంధనను చేర్చింది. వంద శాతం ఎస్టీ జనాభా ఉన్న గ్రామ పంచాయతీలలో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలు అన్నీ ఎస్టీలకే రిజర్వ్ చేయబడతాయని స్పష్టం చేసింది. ఈ ఉత్తర్వులతో పంచాయతీ ఎన్నికల ప్రక్రియలో కీలకమైన ఘట్టం పూర్తికావడంతో త్వరలోనే ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## తెలంగాణలో తొమ్మిది మంది నాన్ క్యాడర్ ఎస్పీల బదిలీ

తెలంగాణలో తొమ్మిది మంది నాన్ క్యాడర్ ఎస్పీలను ప్రభుత్వం శనివారం బదిలీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇంటెలిజెన్స్ ఎస్పీలుగా పీ కరుణాకర్, ఎస్వీఎన్ శివరామ్, ఆర్ జగదీశ్వర్‌రెడ్డిని బదిలీ చేసింది. సైబరాబాద్ ఎస్‌బీ డీజీపీగా వైవీఎస్ సుధీంద్ర, సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఎస్పీగా సాయిశ్రీ నియామకమయ్యారు. హైదరాబాద్ సైబర్ క్రైమ్ డీసీపీగా వి అరవింద్ బాబు, వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీగా ధార కవిత, గ్రేహౌండ్స్ గ్రూప్ కమాండర్‌గా ఎం రవీందర్‌రెడ్డి, సీఐడీ ఎస్పీగా ఎన్ అశోక్ కుమార్ బదిలీ నియామకమయ్యారు. ఇదిలా ఉండగా శుక్రవారం ప్రభుత్వం 32 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేసిన విషయం తెలిసిందే. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రభుత్వం ఉన్నతాధికారుల బదిలీలు చేపట్టింది. 32 మంది అధికారులను బదిలీ చేస్తూ సీఎస్ రామకృష్ణారావు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

## లైసెన్స్, ఓవర్ లోడ్.. తనిఖీలు ముమ్మరం చేయండి



**హైదరాబాద్:** తెలంగాణలో రోడ్డు ప్రమాదాలను పూర్తిగా తగ్గించి, మరణాల రేటును నివారించే విధంగా అధికారులు పని చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు మరింత ముమ్మరంగా తనిఖీలు చేయాలన్నారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు ఓవర్ లోడ్ వల్లే అధికంగా జరుగుతుండటంతో దాని మీద అధికారులు ఎక్కువగా దృష్టి సారించాలన్నారు. రవాణా శాఖ ఉన్నత స్థాయి అధికారుల సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ.. 'ఇటీవల రవాణా శాఖలో 33 జిల్లా స్థాయి బృందాలు, మూడు రాష్ట్రస్థాయి ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేసింది. ఇందులో డీటీసీ, ఆర్టీఏ ఇతర అధికారులు నిరంతరం తనిఖీలు చేపడుతున్నారు. ఏ బృందం ఎక్కడ తనిఖీలు చేపడుతుంది అనే దానిపై ముందస్తు సమాచారం లేకుండా ప్రతి రోజు ఉదయం 6 గంటలకి ఆయా బృందాలకు సమాచారం అందించి తనిఖీలు చేపట్టింది. గత 10 రోజుల వ్యవధిలో తనిఖీలు చేపట్టడం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా రోడ్డు నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 4,748 కేసులు నమోదు చేశారు. మొత్తం 3,420 వాహనాలు సీజ్ చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు మరింత తనిఖీలు ముమ్మరం చేయాలి. ప్రతి పది రోజులకు ఒకసారి ఎన్‌ఫోర్స్‌మెంట్ పై సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు ఓవర్ లోడ్ వల్లే అధికంగా జరుగుతుండడంతో దాని మీద అధికారులు ఎక్కువగా దృష్టి సారించాలి. ఓవర్ లోడ్ అయిన వాహనాలు సీజ్ చేయడంతో పాటు, రెండోసారి ఓవర్ లోడ్ తో వాహనం పట్టుబడితే ఆ వాహనం పర్మిట్ రద్దు చేయడంతో పాటు, వాహనం నడుపుతున్న డ్రైవర్ డ్రైవింగ్ లైసెన్స్ కూడా రద్దు చేసేలా చర్యలు తీసుకోవాలి. అయితే ఓవర్ లోడ్ పై మైనింగ్ శాఖతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడైతే వాహనాల లోడింగ్ జరుగుతుందో అక్కడే నివారించేలా చర్యలు తీసుకోవాలి. హెవీ వెహికల్ డ్రైవర్‌కు లైసెన్సు రెన్యువల్ సమయంలో పునఃశ్చరణ తరగతులు ఏర్పాటు చేసేలా కార్యాచరణ తీసుకోవాలన్నారు. రోడ్డు నిబంధనలు అతిక్రమిస్తున్నట్లు ప్రజల నుంచి సమాచారం వస్తే రవాణా శాఖ అధికారులు వెంటనే స్పందించాలని ఆదేశించారు. గత సంవత్సరం నిర్వహించిన రోడ్డు భద్రత మాసోత్సవం మంచి ఫలితాలు ఇచ్చిందని ఈ సారి జనవరిలో జరిగే రోడ్డు భద్రత మాసోత్సవాలపై ఇప్పటినుంచే కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఇందులో విద్యార్థులు, డ్రైవర్లు, కార్మికులు, పోలీసులు, అధికారులు భాగస్వామ్యం ఉండేలా ఇప్పటి నుండి అవగాహన కల్పించాలని తెలిపారు.

# భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్ర కమిటీ..

**అధికార ప్రతినిధి, కేంద్ర కమిటీ భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) అభయ్..**

**సామాన్యుడి అస్త్రం కరీంనగర్ :** కేంద్రకమిటీ సభ్యుడు, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి కామ్రేడ్ మాడ్వి హిడ్మా మరియు కామ్రేడ్ రాజే తో పాటు కొంతమందిని విజయవాడలో నవంబర్ 15న నిరాయుధంగా ఉన్నవారిని పట్టుకుని క్రూరంగా హత్య చేసి మారెడుమిల్లి ఎన్ కౌంటర్ కట్టుకథను అల్లారు. ఏఓబీ రాష్ట్రకమిటీ సభ్యుడు కామ్రేడ్ శంకర్ ను మరికొంతమందిని పట్టుకుని హత్య చేసి రంపచౌడవరం ఏరియాలో ఎన్ కౌంటర్ జరిగిందని కట్టుకథను అల్లారు. ఈ క్రూర హత్యకాండకు వ్యతిరేకంగా 'నవంబర్ 23'న దేశవ్యాప్త నిరసన దినంగా పాటించాలని పిలుపునిస్తున్నాం.

**ప్రియమైన ప్రజలారా**

నేడు దేశంలో ఆర్ఎస్ఎస్-బీజేపీ మనువాదులు పచ్చి ఫాసిస్టు దమనకాండను కొనసాగిస్తున్నారు. నిత్యం హత్యలతో ప్రజలను భయకంపితులను చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఫాసిస్టు ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనాల కోసమే ఈ హత్యలను చేస్తున్నది. దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి, కేంద్రకమిటీ సభ్యుడైన కామ్రేడ్ హిడ్మా మరియు అతని సహచరి కామ్రేడ్ రాజే కొద్దిమంది. వ్యక్తులతో కలిసి చికిత్స నిమిత్తం విజయవాడకు వెళ్లారు. చికిత్స పొందుతున్న క్రమంలో కొందరు చేసిన ద్రోహం వలన స్పష్టమైన సమాచారం పోలీసులకు చేరింది. కేంద్ర హెూం మినిస్ట్రీ డైరెక్షన్ లో ఆంధ్ర ఎస్ఐబీ నవంబర్ 15వ తేదీన వీరిని తమ అదుపులోకి తీసుకుని లొంగదీసుకోవడానికి ప్రయత్నించి విఫలమై క్రూరంగా హత్య చేసారు. మారెడుమిల్లి అడవుల్లో ఎన్ కౌంటర్ జరిగిందని, ఆయుధాలు దొరికాయని, ఆరుగురు చనిపోయారని ప్రకటించటం లాంటివన్ని పచ్చి అబద్దాలు. తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించి, ఉద్యమ స్ఫూర్తిని, సిద్ధాంత పటిమను చూపించిన కామ్రేడ్ హిడ్మాకు సీపీఐ (మావోయిస్టు) శిరస్సు వంచి వినమ్రంగా శ్రద్ధాంజలి అర్పిస్తున్నది. చివరి వరకు ఉద్యమంలో కొనసాగి, శత్రువుకు తలవంచకుండా తమ ప్రాణాలర్పించిన కామ్రేడ్ శంకర్ (ఏఓబీ రాష్ట్రకమిటీ సభ్యుడు), కామ్రేడ్ రాజే (రీజినల్ కమిటీ సభ్యురాలు)లకు సీపీఐ (మావోయిస్టు) శిరస్సు వంచి వినమ్రంగా శ్రద్ధాంజలి అర్పిస్తున్నది. కామ్రేడ్ చైతు (పీపీసీఎం), కామ్రేడ్ కమ్లూ (పీపీసీఎం), కామ్రేడ్ మల్లాల్ (పీపీసీఎం), కామ్రేడ్ దేవే (పీఎం)లు తమ కర్తవ్య నిర్వహణలో తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించి ఉద్యమ స్ఫూర్తిని నిలబెట్టిన వీరికి సీపీఐ (మావోయిస్టు) శిరస్సు వంచి వినమ్రంగా జోహార్లు అర్పిస్తున్నది. వీరు కొనసాగించిన విప్లవ సాంప్రదాయాలను, ఉద్యమ స్ఫూర్తిని నింపుకుని ఉద్యమాన్ని కొనసాగిస్తామని కేంద్రకమిటీ శపథం చేస్తోంది. కామ్రేడ్ హిడ్మా ఛత్తీస్ గఢ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లా, పువ్వర్తి గ్రామంలో 1974 ప్రాంతంలో ఒక పేద ఆదివాసీ కుటుంబంలో జన్మించాడు. చిన్నతనంలో తమ గ్రామంలో 5వ తరగతి వరకు చదివాడు. తమ ప్రాంతంలో ఉద్యమ ప్రభావం పెరుగుతున్న క్రమంలో పార్టీ సంబంధాల్లోకి వచ్చాడు. 1997 డిసెంబర్ లో పూర్తికాలం కార్యకర్తగా భర్తీ అయ్యి, 1998 చివరి వరకు బాసగూడ దళంలో పనిచేసాడు. 1999లో గడ్చిరోలీలో పనిచేసాడు. తరువాత ఒక సంవత్సర కాలం దండకారణ్య ఆయుధ తయారీ విభాగంలో పనిచేసాడు. 2001లో ఏరియా కమిటీ సభ్యుడయ్యి, దక్షిణ బస్తర్ కు వచ్చాడు. 2002లో ఊసూర్ ఎల్జీఎస్ కమాండర్ గాను, కొద్దికాలం కుంట ఎల్జీఎస్ కమాండర్ గాను పనిచేసాడు. 2005లో డివిజనల్ కమిటీ సభ్యుడయ్యాడు. తరువాత కంపెనీ-2లో పీఎల్ కమాండర్ గా పనిచేసాడు. 2006 నుండి 2009 వరకు కంపెనీ -3 కమాండర్ గాను, కార్యదర్శిగాను పనిచేసాడు. 2009 లో బెటాలియన్ ఏర్పడినప్పటి నుండి బెటాలియన్ కమాండర్ గా పనిచేసాడు. 2011లో బీఎన్ కమిటీ కార్యదర్శిగా ఎన్నికయ్యాడు. అదే సంవత్సరం డీకే స్పెషల్ జోనల్ కమిటీ సభ్యునిగా ఎన్నికయ్యాడు. 2020లో సెక్రటేరియట్ సభ్యుడయ్యాడు. 2024 ఆగస్టులో ఎస్.జెడ్.సీ. కార్యదర్శిగాను, కేంద్రకమిటీ సభ్యుడిగాను ప్రమోట్ అయ్యాడు. కామ్రేడ్ హిడ్మా మొదటి నుండి ప్రజల్లో పనిచేస్తూ, ప్రజల నుండి నేర్చుకుంటూ అభివృద్ధి అయ్యాడు. ఉద్యమ అభివృద్ధి క్రమంలో ఉద్యమ అవసరాల కోసం అనేక విషయాలను నేర్చుకున్నాడు. ఉద్యమ అవసరాల కోసం మార్క్సిజాన్ని విశేషంగా అధ్యయనం చేసి రాజకీయంగాను, సిద్ధాంతపరంగాను అభివృద్ధి అయ్యాడు. ఉద్యమ క్రమంలో ఆయా సందర్భాలలో ఎన్నో సర్క్యులర్లను, బుక్ లెట్లను రాసి కాడర్లను అభివృద్ధి చేసేందుకు కృషి చేసాడు. మిలిటరీ రంగంలో విశేష అధ్యయనాన్ని చేసి, ఆచరణలో మెరుగైన ఫలితాలను సాధించాడు. ఎన్నో మిలిటరీ చర్యలకు మెరుగైన పథక రచన చేసి, వాటిని విజయవంతం చేసాడు. ఈ క్రమంలో శత్రు బలగాల నుండి వందలాది ఆయుధాలను స్వాధీనం చేసుకుని పీ.ఎల్.జీ.ఏ.ను సాయుధం చేసాడు. కామ్రేడ్ హిడ్మా నాయకత్వంలో బెటాలియన్ శత్రు అధికారాన్ని ధ్వంసం చేయడంతో దక్షిణ సబ్ జోన్ లో ప్రజా రాజ్యాధికార అంగాలు (జనతన సర్కార్లు) నిర్మాణమయి, ఈ మధ్యకాలం వరకు ప్రజారాజ్యాధికారం అమలయింది. ప్రజల విశ్వాసాన్ని, కాడర్ల విశ్వాసాన్ని చూరగొన్నాడు. పాలకవర్గ మీడియా,




గోదీ మేధావులు ఎంతోకాలంగా హిడ్మాను ఒక దుర్మార్గుడిగా చిత్రీకరణ చేసారు. హత్య చేసిన తర్వాత నేడు ఆ విష, అసత్య ప్రచారాన్ని బీజేపీ ఫాసిస్టు మనువాదుల అజమాయిషిలో మరింత పెట్రేగిపోయి చేస్తున్నారు. ఇటువంటి దుర్మార్గ ప్రచారాలు ఎన్ని చేసిన ప్రజల హృదయాలలో హిడ్మాకు గల స్థానం చెరిగిపోనిది. భగత్ సింగ్, కొమురం భీం, గూండాదూర్, గేంద్ సింగ్, అల్లూరి సీతారామరాజుల చరిత్ర లాగానే హిడ్మా చరిత్ర భారత విప్లవోద్యమంలో చెరిగిపోని ముద్ర వేస్తుంది. ఆయన కేవలం ఆదివాసీ సముదాయానికి మాత్రమే నాయకుడు కాదు, పీడిత ప్రజల నాయకుడిగా చరిత్రలో నిలిచిపోతాడు. ఈ చరిత్రను భవిష్యత్ తరాలు చదివి ప్రేరణ పొందుతాయి. ఆర్ఎస్ఎస్-బీజేపీ మనువాదులు దేశ సంపదను, ప్రకృతి వనరులను అభివృద్ధి పేరుతో కార్పొరేట్లకు అప్పజెపుతున్నారు. దీనికి వ్యతిరేకంగా దేశంలో ఎన్నో పోరాటాలు చెలరేగుతున్నాయి. ఆ పోరాటాలన్నింటిని ఆర్ఎస్ఎస్ -బీజేపీ మనువాదులు దుర్మార్గంగా విచ్ఛిన్నం చేయడం, పక్కదారి పట్టించడం, అణచివేయడం చేస్తున్నారు. మతోన్మాదాన్ని, యుద్ధోన్మాదాన్ని రెచ్చగొడుతున్నారు. పూటకొక నినాదం, రోజుకొక పథకాన్ని ప్రకటిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారు. రాజ్యాంగ సంస్థలన్నింటిని తమ గుప్పెట్లో పెట్టుకున్నారు. ఎన్నికల కమిషన్ మోదీ కి 'గోది' కమిషన్ గా మారిపోయింది. అధికారులను తమ గుప్పెట్లో పెట్టుకుని బిహార్ ఎన్నికల్లో భారీ స్థాయి మోసాలు చేసి విజయాన్ని సాధించారు. దేశంలో ప్రతిపక్ష పార్టీల్ని మొత్తాన్ని నిర్మూలించి బూర్జువా పార్లమెంటరీ ప్రజాస్వామిక వ్యవస్థను సైతం ధ్వంసం చేసే పథకాన్ని అమలు జరుపుతున్నారు. సీపీఐ (మావోయిస్టు) నాయకుడైన కామ్రేడ్ హిడ్మా వంటి సాహసోపేతులైన యుద్ధ సేనానుల చరిత్రను చూసి, ప్రేరణ పొంది ఫాసిస్టు ఆర్ఎస్ఎస్-బీజేపీ మనువాదులకు వ్యతిరేకంగా సాగే పోరాటంలో పాల్గొంటూ, అంతిమంగా ఈ దోపిడీ వ్యవస్థ నిర్మూలనకై సాగే పోరాటంలో కొనసాగాలని కార్మికులకు, రైతాంగానికి, యువతకు, విద్యార్థులకు మరియు సామాజిక వర్గాలకు పిలుపునిస్తున్నాం.

# వేలాది మంది విశ్వాసులను ఆత్మీయంగా బలపరచిన మరనాత మహెూత్సవాలు

**సామాన్యుడి అస్త్రం కోనసీమ:** ఆలమూరు మండలం, చింతలూరులోని రూపాంతర దేవాలయం బైబిల్ మిషన్ పక్షముగా ఏర్పాటు చేసిన మూడు రోజుల 'మరనాత మహెూత్సవాలు(నవంబర్ 18 నుండి 20, 2025 ) వరకు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక శోభతో ముగిశాయి. ఈ సభలకు వేలాది మంది భక్తులు హాజరై ఉజ్జీవింప బడ్డారు అని సభల కన్వీనర్ జె జె వి విజయ్ సామ్యూల్ తెలిపారు.తన తండ్రీ అయిన కీర్తిశేషులు రెవరెండ్ జే. ప్రభుదాసయ్య ఆశీర్వాదములు, అలాగే బైబిల్ మిషన్ యొక్క ఆత్మీయ జనకులైన దేవదాసయ్య ఆశీర్వాదములు, త్రియైక దేవుని మెండైన దీవెనలతో ఈ మహెూత్సవాలను దేవుడు ఎంతో మహిమకరంగా జరిపించారని నిర్వాహకులు తెలిపారు.మొదటి రెండు రోజులతో పాటు, చివరి దినమైన నవంబర్ 20న కూడా సభను దేవుడు ఆశీర్వాదకరంగా జరిపించారని, ఈ ఆత్మీయ సభల ద్వారా దేవుని స్తుతిస్తూ ఉన్నామని ఆయన తెలిపారు.మరనాత" (ప్రభువు వచ్చుచున్నాడు) అనే ప్రధాన సందేశాన్ని బలంగా అందించే లక్ష్యంతో ఈ సభలు జరిగాయి అని ఆయా ప్రాంతముల నుండి పిలవబడిన అభిషక్తులైన దైవజనులు హాజరై, చక్కటి మహిమగల వర్తమానాలు అందించారు అన్నారు.ఈ సందేశాల ద్వారా విశ్వాసులైన వారు ఆత్మీయంగా




బలపడి, క్రీస్తు రెండవ రాకడకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వేలాది మంది విశ్వాసులు ఏకీభవించగా, వారి కోసం నిర్వాహకులు విస్తృతమైన ఏర్పాట్లు చేసి సహకరించిన యూత్, సంఘ పెద్దలకు, సన్నిధి స్త్రీలు, క్వయర్, స్థానిక దైవ సేవకులకు, నాయకులకు,కార్యక్రమం విజయవంతం అవడానికి కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు.ఇందులో భాగంగా మహా సభలకు హాజరైన ప్రతి ఒక్కరికీ ఆశీర్వాద భోజనాలు ఏర్పాటు చేశామని ఆయన అన్నారు.ఎలాంటి ఇబ్బందులు లేకుండా మూడు రోజులపాటు సభలు జరగడం పట్ల నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ మహెూత్సవాలు చింతలూరు ప్రాంతంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని, విశ్వాసుల మధ్య ఐక్యతను మరింత పెంపొందించాయని ఆయన అన్నారు

# హైడ్రో పవర్ ప్రాజెక్ట్‌కు వ్యతిరేకంగా మండల పరిషత్ తీర్మానం

**గిరిజనుల హక్కులను హరించే ప్రాజెక్ట్ అయితే అంగీకారం లేదు ఎంపీపీ, కూడా, రాజబాబు, వైస్ ఎంపీపీ, కొండలరావు,హెచ్చరిక**

**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** భూర్జా పంచాయతీ, మజ్జి వలస పరిధిలోని 14 గ్రామాలలో ప్రతిపాదిత హైడ్రో పవర్ ప్రాజెక్ట్‌పై స్థానిక ప్రజాప్రతినిధులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. గిరిజనుల జీవన విధానాన్ని, వనరులను, భూములను ప్రమాదంలోకి నెట్టే ప్రాజెక్ట్‌ను తక్షణమే ఉపసంహరించాల్సిందిగా కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలకు మండల పరిషత్ తరఫున బలమైన వ్యతిరేక తీర్మానం ఆమోదించబడింది. ఈ నెల 10న జరిగిన మండల పరిషత్ సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించిన ఈ తీర్మానం చేసిన పత్రాన్ని హుకుంపేట మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ,కూడ రాజు బాబు, వైస్ ఎంపీపీ సూడిపల్లి,కొండలరావు ఈరోజు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో హుకుంపేట ఎంపీపీ కూడ,రాజుబాబు మాట్లాడుతూ.... "గిరిజనుల అభివృద్ధి పేరుతో వారి భవిష్యత్తు దెబ్బ తీయొద్దు" స్పష్టమైన సందేశం ప్రాంత గిరిజనుల అభ్యున్నతికి వ్యతిరేకంగా తీసుకుంటున్న హైడ్రో ఎలక్ట్రికల్ ప్రాజెక్ట్ నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలని ప్రజా ప్రతినిధులు డిమాండ్ చేశారు. ప్రత్యేకంగా, ఈ ప్రాజెక్ట్ అమలు కోసం జారీ చేసిన జీవో నంబర్ 13ను రద్దు చేయాలని కోరుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తప్పనిసరిగా స్పందించాలని స్పష్టమైన హెచ్చరిక జారీ చేశారు. "ప్రాజెక్ట్ పేరుతో మా గ్రామాలే మాయం చేసే ప్రయత్నం" స్థానికుల ఆవేదన ప్రాజెక్ట్ అమలవుతే పునరావాసం, జీవనోపాధి, వనరులపై తీవ్ర ప్రభావాలు పడతాయని, అడవులు భూములు కోల్పోయే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో భూర్జా ఎంపీటీసీ సభ్యులు మజ్జి హరి జగ్రా కొండ సర్పంచ్ కొర్ర చిట్టి బాబు స్థానికులు కొర్ర సంతోష్, చొంపి చిన్న బాబు ఇతర గిరిజన నాయకులు,



గ్రామ పెద్దలు పాల్గొన్నారు. హైడ్రో పవర్ ప్రాజెక్ట్‌పై గిరిజనుల అభ్యంతరాలు పెరుగుతున్న నేపథ్యంలో, మండల పరిషత్ స్థాయి నుంచే వ్యతిరేక తీర్మానం రావడం ప్రాజెక్ట్ భవిష్యత్తుపై ప్రశ్నార్థక చిహ్నం వేసింది. ప్రజల హక్కులకు ప్రాధాన్యం ఇవ్వాలా....? లేక ప్రాజెక్ట్‌లకు ప్రాధాన్యం ఇవ్వాలా....? అనే ప్రశ్నపై ప్రభుత్వం ఇప్పుడు సమాధానం చెప్పాల్సిన సమయం వచ్చింది.

## కపిలేశ్వరపురం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆర్టిఐ మండల కన్వీనర్ గా పిప్పర సంపత్ రావు నియామకం.



**కపిలేశ్వరపురంసామాన్యుడి అస్త్రం కోనసీమ:** కపిలేశ్వరపురం మండలం సంబంధించిన ఆర్టిఐ యాక్ట్ మండల కన్వీనర్ గా పిప్పర సంపత్ రావు ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సంపత్ రావు నాకు ఇంతటి అవకాశాన్ని కల్పించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండపేట నియోజకవర్గ ఇంచార్జ్ తోట త్రిమూర్తులు కు జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డికు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. అంతేకాకుండా రాబోయే రోజుల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మళ్ళీ అధికారం దిశగా పూర్తిగా కృషి చేస్తానని తమకు ఇచ్చిన ఈ బాధ్యతను క్షేత్రస్థాయిలో పనిచేసి 2029లో మళ్లీ సీఎంగా వైయస్ జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకుంటామని సంపత్ రావు మీడియాకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కపిలేశ్వరపురం మండల పార్టీ అధ్యక్షులు గూటం సత్యనారాయణ ,జడ్పిటిసి అబ్బు మండపేట నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు నక్క సింహాచలం, నియోజవర్గ రైతు విభాగ అధ్యక్షులు పుట్ట కృష్ణ బాబు, వైస్ ఎంపీపీ గుణం భాను ప్రసాద్ , మండల ఉపాధ్యక్షులు సలాది వీరబాబు, మండల బూత్ కన్వీనర్ ఏలేటి గంగరాజు, మండల యువజన విభాగ అధ్యక్షులు పెరబతుల రామకృష్ణ ,పడమర కండ్రిక గ్రామ సర్పంచ్ తిరునాతి వెంకటేశ్వరరావు, పడమర కండ్రిక పార్టీ అధ్యక్షులు కవల శ్రీను, జెసిబి వెంకటేశ్వరరావు, ప్రగడ అర్జున్ రావు, సుదర్శన్, బంటుమిల్లి సాయికుమార్, జిల్లా విద్యార్థి విభాగం జనరల్ సెక్రెటరీ పాలింగి శ్రీను, నేల సూర్య కుమార్, సుంకర వీరబాబు, మందపల్లి సత్యానందం, నేలపూడి శ్రీను తదితరులు పాల్గొన్నారు

## కాడేలి గ్రామంలో విషాదం

**12 ఏళ్ల హర్ష వర్ధన్ అకాలమరణంతో గ్రామం దుఃఖసాగరంలో**



**సామాన్యుడి అస్త్రం పాడేరు :** పాడేరు మండలం కాడేలి గ్రామంలో శనివారం ఉదయం చోటుచేసుకున్న దుర్ఘటన స్థానికులను తీవ్ర విషాదంలో ముంచింది. గ్రామంలోని కిముడు దేవన్న దొర (మాస్టారు) వారి 12 ఏళ్ల కుమారుడు హర్ష వర్ధన్ అకస్మికంగా మృతి చెందడం గ్రామాన్ని శోకసంద్రంలోకి నెట్టింది. చదువులో చురుకైన ఈ చిన్నారి అందరితో కలిసిపోయే స్వభావం కలవాడు కావడంతో, అతడి మరణం పట్ల గ్రామం కన్నీటి పర్యంతమైంది.గ్రామ ఉద్యోగ సంఘం ఆచారం ప్రకారం మరణించిన కుటుంబాలకు తక్షణ ఆర్థిక సాయం అందించే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, సంఘం తరపున రూ. 5,000ను బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మన్యం ప్రజా గాయకుడు డాక్టర్ దుడ్డు సత్యనారాయణ స్వయంగా హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించారు. బాధలో ఉన్న కుటుంబాలకు అండగా నిలబడే ఈ ఆచారం మన్యం సంస్కృతికి ప్రతిబింబమని ఆయన పేర్కొన్నారు. 2021లో మన్యం అంతటా పాదయాత్ర చేసిన ప్రజా గాయకుడు ఈ మా గ్రామంలో ఆచరించే పద్ధతి మన్యం లోప్రతి పల్లెలో ఈ ఆచారాన్ని విస్తరించాలని మరోసారి వేడుకున్నారు. గ్రామ పెద్దలు, ఉద్యోగులు, స్థానికులు పెద్ద సంఖ్యలో విచారం వ్యక్తం చేస్తూ చిన్నారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## ఆదివాసీ గిరిజన సంఘం అంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కమిటి

**ఏజెన్సీప్రాంత పీఎస్సీ ల్లో మెంటినేన్స్ నిధులు విడుదల చేయాలి**

**మరమ్మత్తులకు గురైన అంబులెన్స్ అందుబాటులో తీసుకురావాలి**

**దాతలు ఇచ్చిన అంబులెన్సులను పి హెచ్ సి,లో అందుబాటులో ఉంచాలి**

**మెడికల్ కాలేజీ 2025,2026 సంవత్సరంలో కోల్పోయిన 50 ఎంబీబీఎస్ తిరిగి తెచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలీ**




**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లోసురేంద్ర డిమాండ్ అల్లూరి సీతారామరాజు జిల్లా గిరిజన ప్రాంతంలో (పి హెచ్ సి,) అభివృద్ధి నిధులు విడుదల చేసి హాస్పిటల్ అధివృద్ధికి నిధులు ఖర్చు చేసేవారులి పాడేరు ఏజెన్సీలో 35( పీఏస్ స్సీ) అభివృద్ధికి హాస్పిటల్ మెయింటెనెన్స్ కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం వాటా70 మరియు 30 శాతం నిధులు విడుదల చేస్తుంది ఏడాదికి ఒక (పి హెచ్ సి,)కి 1,70,000,రూపాయల మంజూరు చేసి హాస్పిటల్ అధివృద్ధికి నిధులు ఖర్చు చేసేవారులి కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత హాస్పిటల్ అభివృద్ధి నిధులు నిలిచిపోయింది. తక్షణమే హాస్పిటల్ అభివృద్ధి నిధులు విడుదల చేసి ఏజెన్సీ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలు విస్తృత పరసాలని డిమాండ్ చేశారులి పాడేరు ఏజెన్సీలో 35 పి హెచ్ సి,లో అందుబాటులో ఉండాల్సిన 18 అంబులెన్స్ మరమ్మత్తులకు గురై అంబులెన్స్ అందుబాటులో లేక రోగులకు హాస్పిటల్ కి తరలించడంకూడా ఇబ్బందులు పడుతున్నారు ప్రభుత్వం తక్షణమే అంబులెన్స్ మరమ్మత్తులకు నిధులు మంజూరు చేసి ఆదివాసీ రోగులకుఅందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు లిగతంలో సినీ నటుడు సోనూసూద్ పాడేరు ఏజెన్సీలో 9 అంబులెన్స్ కూడా విరాళాలుగా అందించారు అవి కూడా ( పి హెచ్ సి,) లకు కేటాయించి రోగులకు వినియోగించాలని డిమాండ్ చేశారు పాడేరు మెడికల్ కాలేజీలో ప్రభుత్వ వైఫల్యం వలన 2025,2026 సంవత్సరమూలో 50 ఎంబిబీఎస్ సీట్లు కోల్పోయిందని తిరిగి సీట్లు పొందుటకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఆదివాసీ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలు అందుబాటులోకి తీసుకుని రావడంలో నిధులు మంజూరు మెడికల్ కాలేజీలో సీట్లు తీసుకుని రావడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందారని ప్రభుత్వం మెడికల్ కాలేజీలు ప్రైవేటు చెయ్యడంలో ఉన్న ఉచ్చాహం పాడేరు మెడికల్ కాలేజీ సీట్లు ,పీహెచ్సీ ,లో నిధులు అంబులెన్స్ సమ కుర్చడంలో ప్రభుత్వం తీవ్ర వివక్ష చూపతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.చిన్నం నాయుడు హుకుంపేట మండల ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి టి. కృష్ణరావు పాల్గొన్నారు.

# సిఐటియు మహాసభలను జయప్రదం చేయండి

**వామపక్ష ప్రజాతంత్ర ఉద్యమాలలో మణుగూరు కీలక పాత్ర పోషిస్తుంది**

**ఆపరేషన్ కగార్ పేరుతో ఖనిజ దోపిడీకి పాల్పడుతుంది**

**వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అన్నవరపు కనకయ్య**

**పరిశ్రమల పరిరక్షణ, ఉద్యోగుల అవకాశాలకై మిలిటెంట్ ఉద్యమాలు**

**సిఐటియు జిల్లా అధ్యక్షులడు కొలగాని బ్రహ్మాచారి**




**సామాన్యుడి అస్త్రం మణుగూరు** : నేడు రేపు జరగబోయే సిఐటియు4వ జిల్లా మహాసభలు మణుగూరు మండలం కిన్నెర కళ్యాణ మండపంలో జరుగుతున్నాయని, కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉద్యమాలు, కార్యచరణ రూపొందించేందుకే మహాసభలు నిర్వహిస్తున్నామని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అన్నవరపు కనకయ్య అన్నారు. శనివారం స్థానిక శ్రామిక భవనంలో సిఐటియు జిల్లా నాయకులు సత్రపల్లి సాంబశివరావు అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ప్రజల సహకారంతో మహాసభలు నిర్వహించబడుతున్నాయి అన్నారు. అమరజీవి కూకట్ల శంకర్ నగర్ లో ఎర్ర శ్రీకాంత్ ప్రాంగణంలో మహాసభలు నిర్వహించ బడతాయని అన్నారు. మణుగూరు ప్రజలు వామపక్ష ప్రజాతంత్ర ఉద్యమాలకు చేయూత అందిస్తారని అన్నారు. ఈ మహాసభలో తీసుకొనే కర్తవ్యాలు, నిర్ణయాలను ఉద్యమాల రూపకల్పన చేస్తుందని అన్నారు. ఈ ప్రాంతంలో 1978 నుండి పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న మణుగూరులో సిఐటియు అనేక పోరాటాలు నిర్వహించినదని అన్నారు. దేశవ్యాప్తంగా కార్మిక వర్గం సమస్యలతో ఉన్నారని తెలిపారు. రెండు రోజుల క్రితం కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, కార్మికులను బానిసలు చేసే నాలుగు కార్మిక కోదులను అమలు చేసిందన్నారు. అనేక కార్మిక సమ్మెలు నిర్వహించిన కేంద్ర ప్రభుత్వం నిరంకుశత్వంగా కార్మిక చట్టాలను రద్దు చేసిందన్నారు 2020 నుండి 2025 వరకు కార్మికులు, ప్రజలు 9 జాతీయ సమ్మెలు నిర్వహించారని తెలిపారు. రైతాంగానికి నష్టపరిచే మూడు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా 1921లో తీవ్ర ప్రతిఘటన చేశారని తెలిపారు కరోనా సమయంలో వర్షానికి, చలికి తట్టుకొని కార్మికులు 360 రోజులు రహదారులు దిగ్బంధనం చేశారని అన్నారు. ఈ పోరాటంలో 800 మంది రైతులు చనిపోయారని అన్నారు ఈ సందర్భంగా వెనుక తగ్గిన మోడీ ప్రభుత్వం మళ్లీ దొడ్డి దారిన నల్ల చట్టాల అమలు చేసేందుకు ప్రయత్నిస్తుందని అన్నారు. మధ్య భారత దేశంలో ఖనిజ సంపాదన కార్పొరేట్ సంస్థలైన ఆదాని, అంబానీలకు దోచి పెట్టేందుకే ఆపరేషన్ కగార్ పేరుతో బూటకపు ఎన్కౌంటర్లు నిర్వహిస్తున్నారని అన్నారు.

**పరిశ్రమలు స్థాపించి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలి సిఐటియు జిల్లా అధ్యక్షుడు కొలగాని బ్రహ్మాచారి**

అపారమైన ఖనిజ సంపద ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కే. బ్రహ్మాచారి డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా మహాసభలలో కార్యచరణ రూపొందిస్తామన్నారు ఈ మహాసభలకు సిఐటియు జాతీయ కోశాధికారి ఎం.సాయిబాబు, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, రాష్ట్ర కార్యదర్శి మధు ఈ మహాసభలలో ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నారని తెలిపారు 38 సిఐటియు అనుబంధ రంగాల నుండి 23 మండలాల నుండి 500 మంది ప్రతినిధులుఈ మహాసభలలో పాల్గొంటున్నారని తెలిపారు. పారిశ్రామిక జిల్లా అయిన భద్రాద్రి కొత్తగూడెంలో ఏఎస్ఐ ఆసుపత్రి నెలకొల్పాలని డిమాండ్ చేశారు. జిల్లాలో పదివేల ఈఎస్ఐ కార్డులు ఉన్నాయని అన్నారు ఇటీవల సింగరేణిలో సిఐటియు పోరాట ఫలితంగా ఈఎస్ఐ సౌకర్యం కాంట్రాక్ట్ కార్మికులకు సాధించారని తెలిపారు సింగరేణి ప్రభుత్వ సహకారంతో జిల్లాలో ఆధునిక ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలన్నారు జిల్లాలో మూతబడిన ఎన్ఎండిసి తెరిపించాలని, కేటీపీఎస్ రెండు యూనిట్లు విస్తరించి యువతకు ఉపాధి కల్పించాలన్నారు ఖనిజాలను వినియోగంలోకి తేవాలని మహాసభలో చర్చ ఉంటుందన్నారు. సింగరేణి భవిష్యత్తు ప్రమాదంలో పడిందన్నారు కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టేందుకు కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. సింగరేణి లేకపోతే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాని ఊహించుకోలేమన్నారు పరిశ్రమల కెపాసిటీ తగ్గిస్తూ నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లేకుండా చేస్తున్నారని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం కనీస వేతనం 26,000 అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ, ఆశా వర్కర్లు, అంగన్వాడి మిడ్ డే మీల్స్ కార్మికులు, గిరిజన సంక్షేమ పాఠశాలలో పనిచేసే కార్మికులకు వేతనం అమలు చేసే వరకు మిలిటెంట్ పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ప్రజల మద్దతుతో పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు జిల్లా మహాసభ కార్యచరణ నిర్వహిస్తామన్నారు ఈ ప్రాంతంలో కార్మికులు ప్రజల సహకారంతో సిఐటియు, సిపిఎం ఆతిథ్య ఇస్తున్నారని అన్నారు. మహాసభ జయప్రదం కొరకు అహర్నిశలు శ్రమిస్తున్నారని రాబోయే కాలంలో మూడు సంవత్సరాలు ఉద్యమాలు నిర్వహించేందుకు ఈ మహాసభలు శక్తినిస్తాయని అని తెలిపారు.

**కార్మికులను, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసేందుకే సి అండ్ ఎండి ప్రకటన సిఐటియు సీనియర్ నాయకుడు నెల్లూరి నాగేశ్వరరావు**

కార్మికులను, ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేందుకే సింగరేణి సి అండ్ ఎండి బలరాం నాయక్ మణుగూరు లో సింగరేణికి భవిష్యత్తు లేదనే ప్రకటన ఆవాస్తవం అన్నారు. 1974 ఆనాటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు సింగరేణి శంకుస్థాపన సమయంలో 100 సంవత్సరాలు వెలికి తీసే అంత బొగ్గు మణుగూరు ప్రాంతంలో ఉన్నదని ఆనాడు ఆయన తెలిపారని అన్నారు ఎందరో సి అండ్ ఎండి లు ఇలాంటి ప్రకటనలు చేశారని తెలిపారు మణుగూరుకు భవిష్యత్తు ఉన్నదని ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ కొడిశాల రాములు, జిల్లా నాయకుడు ఉపతల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 28 న చలో సూర్యపేట గీతన్నల రణభేరి బహిరంగ సభను జయప్రదం చేయండి

**సామాన్యుడి అస్త్రం జనగామ** బూడిది గోపి తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జనగామ జిల్లా అధ్యక్షులు తెలంగాణ రాష్ట్రంలో కల్లుగీత కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కల్లుగీత వృత్తిని ఆధునికరించి వృత్తిలో ఉపాధి పెంపొందించాలని కల్లుకు మార్కెట్ సౌకర్యం కల్పించాలని ఈనెల 28వ తేదీన సూర్యపేట పట్టణంలో జరగనున్న గీతన్న రణభేరి బహిరంగ సభను కల్లుగీత కార్మికులు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని జనగామ జిల్లా అధ్యక్షులు బూడిద గోపి పిలుపునిచ్చారు లింగాల గణపురం లోని దీప్తి ఫంక్షన్ హాల్ లో కల్లుగీత కార్మిక సంఘం లింగాల గణపురం మండల మూడవ మహాసభ మండల అధ్యక్షులు బస్వగాని మహేందర్ అధ్యక్షతన జరిగింది.దీనికి జిల్లా అధ్యక్షులు బూడిది గోపి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ మేనిఫెస్టోలో గీత కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని కల్లుగీత కార్పొరేషన్కు నిధులు కేటాయించి ఆర్థికంగా ఆదుకుంటామని అలాగే పెండింగ్లో ఉన్న గీత కార్మికుల ఎక్స్గ్రేషియోలు విడుదల చేస్తామని కల్లుగీత వృత్తిని మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా టెక్నాలజీని జోడించి ఆధునీకరణ చేస్తామని నీరా ప్రాజెక్టు ద్వారా చదువుకున్న నిరుద్యోగ యువతకు మహిళలకు ఉపాధి కల్పించి తాటి ఉత్పత్తులు ప్రోత్సహిస్తామని అలాగే కల్లుగీత వృత్తికి ఆటంకంగా ఉన్న బెల్టు బ్రాందీ షాపులను రాష్ట్రంలో లేకుండా చేసి గీత కార్మికుల ఉపాధిని కాపాడుతామని హామీ ఇచ్చి ఆచరణలో ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదని ప్రభుత్వాన్ని విమర్శించారు. గీత కార్మికుల సమస్యల పరిష్కారం కావాలి అంటే పోరాటం తప్ప మరో మార్గం లేదని అన్నారు.గీత కార్మికుల పోరాటం ఆందోళన చూసి ప్రభుత్వం ఉన్నత స్థాయి అధికారులతో సమావేశం రెండు రోజుల క్రితం నిర్వహించిందని సమావేశాలకే పరిమితం కాకుండా కల్లుగీత కార్మిక సంఘం లేవనెత్తిన డిమాండ్ల పరిష్కారం కోసం పూనుకోవాలని డిమాండ్ చేశారు ఇంకా ఈసమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు జొన్నగోని శ్రీనివాస్ బండపల్లి శంకరయ్య జిల్లా కమిటీ సభ్యులు బైరగోని వెంకటయ్య ప్రసంగించారు అనంతరం కల్లుగీత కార్మిక సంఘం నూతన మండల కమిటీని ఎన్నిక చేయడం జరిగింది మండల గౌరవ అధ్యక్షులుగా బెజ్జం ఆంజనేయులు గౌరవ సలహాదారులుగా బోయిని రమేష్ మండల అధ్యక్షులుగా బస్వగాని మహేందర్ కార్యదర్శి మల్కాపురం శ్రీనివాస్ ఉపాధ్యక్షులు ధూపటి రాములు బుసిగంపల సమ్మయ్య సహకార దర్శి వడ్లకొండ





వెంకటేష్ తీగల రాజు కోశాధికారి దూసరి సత్యనారాయణ సోషల్ మీడియా కన్వీనర్ ఎడ్ల వసంత్ ధూపట్టి రాజు కమిటీ సభ్యులు దొమ్మటరాజు పైడిపల్లి రమేష్ బండి రామనరసయ్య ఎన్నికయ్యారు ఈ కార్యక్రమంలో మల్కాపురం ఐలయ్య పుట్ట నరసింహులు గైని రాజు గొల్లపల్లి ఎల్ల గౌడ్ అంబాల యాదగిరి మొగులగొని శ్రీను ఆనందం యమ గాని సతీష్ ధూపట్టి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# గానుగుపహడ్,చీటకోడూర్ బ్రిడ్జి సాధన పోరాటంలో జైలుకు పోయి బెయిల్ పై విడుదలైన బాల్నె ఉమాపతి గౌడు ను సన్మానించిన కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీ

**సామాన్యుడి అస్త్రం జనగామ** జనగామ ఇటీవల ఈనెల మూడవ తేదీన జనగామ మండలంలోని గానుగు పహాడ్ వద్ద నిర్మిస్తున్న బ్రిడ్జి పనుల ఆలస్యాన్ని నిరసిస్తూ అలాగే చీటకోడూరు లో లెవెల్ బ్రిడ్జి కొట్టుకుపోయిన దాన్ని స్థానంలో నూతన బ్రిడ్జి నిర్మించాలని దున్నపోతుకు రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఫోటో అతికించి కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలిపిన యువకులు బాల్నే ఉమాపతి అలాగే యాసారపు కరుణాకర్ మరో ముగ్గురిపై ప్రభుత్వం కుట్ర కేసు పెట్టి జైలుకు పంపించిన విషయం అందరికీ తెలిసిందే బెయిలు పై విడుదలై వచ్చిన కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు బాల్నే ఉమాపతిని ఆసంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు జనగామ లోని గాయత్రి గార్డెన్స్ లో ఘనంగా శాలువా కప్పి సత్కరించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బూడిద గోపి కార్యదర్శి బాల్నే వెంకటమల్లయ్య మాట్లాడుతూ ఆర్ అండ్ బి అధికారిని స్వరూపారాణి ప్రభుత్వం, ఉన్నతాధికారుల ఒత్తిడితో ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసులు బనాయించి కల్లుగీత కార్మిక సంఘం జనగామ మండల అధ్యక్షులు బాల్నే ఉమాపతి తో పాటు మరో నలుగురు యువకులపై కేసులు పెట్టి జైలుకు పంపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పాలకులు ప్రతిపక్షాలు ప్రజలు వారి సమస్యలపై ప్రశ్నిస్తే ఆందోళన చేస్తే వాటి పరిష్కారం కోసం ప్రయత్నం చేయాలే తప్ప కక్ష సాధింపు ధోరణితో కేసులు పెట్టడం సరైన పద్ధతి కాదు ప్రజా ఉద్యమాలను కేసులతో నిర్బంధాలతో అణిచివేయలేరని వారు తెలిపారు. ప్రజా సమస్యలు లేవనెత్తినప్పుడు వాటికి పరిష్కారం చేసి మంచి పాలకులుగా గుర్తింపు తెచ్చుకోవాలి కానీ ఇలాంటి తప్పుడు ధోరణి ప్రజాస్వామ్య వ్యవస్థకు గొడ్డలి పెట్టు అన్నారు.ఇప్పటికైనా ప్రజల ఆవేదనను రవాణా రాకపోకలలో ఎదురవుతున్న అసౌకర్యాలను గుర్తించి గానుగుపాడు చీటకోడూరు బ్రిడ్జిలను తక్షణం నిర్మించి ప్రజలు అసౌకర్యానికి



గురికాకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు కుర్ర ఉప్పలయ్య జిల్లా ఉపాధ్యక్షులు జొన్నగోని శ్రీనివాస్ బండపల్లి శంకరయ్య జిల్లా సహాయ కార్యదర్శులు బస్వగాని గాని మహేందర్ బైరగోని బలరాం జిల్లా కమిటీ సభ్యులు గోపగోని యాదగిరి వడ్లకొండ వెంకటేష్ యాదండ్ల పరంధాములు కుర్ర రాజు మూల కిరణ్ బాల్నే కార్తీక్ గొల్లపల్లి మురళి తదితరులు పాల్గొన్నారు

## జూలూరు పాడు మండల విస్తృత పర్యటన చేసిన చైర్మన్ డా శంకర్ నాయక్






**సామాన్యుడి అస్త్రం వైర** :జూలూరు పాడు మండలం లో ఉన్నా పత్తి మార్కెట్ ను పరిశీలించి శాశ్వత మార్కెట్ గా ప్రభుత్వం కేటాయించిన నిధులను టెండర్ ప్రక్రియ త్వరిత గతినా చేపట్టి, మార్కెట్ కు కేటాయించిన భూమిలో చదును చేసి మార్కెట్ నిర్మాణం చేబట్టాలని అలాగే మార్కెట్ కు వచ్చే రైతులకు, పని చేస్తున్న హామీలలకు తగిన వసతి సౌకర్యలు కలిపించాలని ఏన్మార్ మార్కెట్ సెక్రటరీ బజారు మరియు జూలూరు పాడు తహసీల్దార్ కు ఫోన్లో మాట్లాడారు.అలాగే ఈ మార్కెట్ గురించి స్థానిక రాందాస్ నాయక్, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు, డిప్యూటీ బట్టి విక్రమార్క,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ మరియు ద్రుష్టి కీ తీసుకెళ్లి మార్కెట్ సమస్యను పరిష్కారం చూపే విదంగా కొరతమని మాట్లాడారు.మార్కెట్ లో పత్తి కొనుగోలు లో జరిగేటప్పుడు ఎటువంటి అవకతవకలు లేకుండా చూడాలని చెప్పారు.అలాగే వే బ్రిడ్జిలను కూడా పరిశీలించారు. అలాగే మాచిన పేట లో కేశవ్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశం లో అంగన్వాడీ, ఫీల్డ్ అసిస్టెంట్లు,మల్టి పర్పస్ వర్కర్లు మరియు ఆటో యూనియన్ సంఘాలు పాల్గొని కీ వారి సంపూర్ణ మద్దత్తు తెలిపి అనంతరం చైర్మన్ శంకర్ నాయక్ ను సన్మానించారు.అలాగే కో కన్వినర్లుగా మూడ్ రమేష్, భూక్యా లలిత, భూక్యా నాగు లను నియామక పత్రం అందించారు. ఈ కార్యక్రమం లో వైస్ చైర్మన్ వీరు నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శులు కాన్షిరాం, కేశవ్ నాయక్, కో కన్వీనర్లు మోహన్ నాయక్, చిట్టి బాబు నాయక్, మోహన్ నాయక్,కోటేష్ నాయక్, వీరన్న, వెంకటేష్, భద్రం,, జగదీశ్, బాల్య తదితరులు పాల్గొన్నారు

## ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ ప్రారంభం



**సామాన్యుడి అస్త్రం ఇల్లందకుంట** : మండలంలోని వివిధ గ్రామాలలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం భాగంగా చీరల పంపిణీ శుక్రవారం ప్రారంభమైంది. మల్యాల గ్రామంలో తహశీల్దార్, పంచాయతీ కార్యదర్శి, సీస పాల్గొని చీరలను అందజేశారు. గడ్డివాణిపల్లి, టేకుర్తి గ్రామాలలో గ్రామ సంఘ సభ్యులు పాల్గొన్నారు. అలాగే ఇతర గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, లు, సీసీలు సమన్వయంతో కార్యక్రమాన్ని నిర్వహించారు

## దివ్యాంగ విద్యార్థులకు వస్త్రాల పంపిణీ




**సామాన్యుడి అస్త్రం హుజురాబాద్** : భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని సోలాపూర్‌కు చెందిన సింగం రాం సుధాకర్ ముక్క బాబన్న సూచనతో జమ్మికుంట పట్టణంలోని మారుతినగర్‌లో గల సాయి మానసిక దివ్యాంగ విద్యార్థుల ప్రత్యేక పాఠశాలలోని 32 మంది విద్యార్థుల కోసం ప్రత్యేకంగా టవల్స్, దుప్పట్లు, బెడ్‌షీట్స్, పిల్లో కవర్లను తన మిల్లు లో తయారుచేసి ముందుగానే పంపించారు.భగవాన్ బాబా పుట్టిన రోజు సందర్భంగా ఈ వస్త్రాలను జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పొన్నగంటి మల్లన్న, అంగన్వాడి సూపర్వైజర్ శిరీష, రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ గన్ను ఉపేందర్, సత్యసాయి సేవ సమితి కన్వీనర్ గన్ను సతీష్ వారి చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ మాట్లాడుతూ ౧ "దివ్యాంగ పిల్లలు దేవతలతో సమానం. ఈ ఆశ్రమానికి అన్నివేళలా సహకారం అందిస్తాను" అన్నారు. జమ్మికుంట మాజీ సర్పంచ్ పొన్నగంటి మల్లన్న మాట్లాడుతూ ౧"ఈ ఆశ్రమంతో నాకు 32 ఏళ్ల అనుబంధం ఉంది. బుచ్చి రాములు ఎంతో కష్టంతో ఆశ్రమాన్ని నడుపుతున్నారు. నా సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది" అని తెలిపారు. సత్యసాయి సేవ సమితి ఆధ్వర్యంలో స్వామివారికి హారతి ఇచ్చి, బర్త్‌డే కేక్ కట్ చేసి, ఆశ్రమానికి ?5000 విరాళాన్ని అందజేశారు. అనంతరం కమిషనర్ మహమ్మద్ ఆయాజ్, పొన్నగంటి మల్లన్న, గన్ను ఉపేందర్‌లకు పేరెంట్స్ కమిటీ శాలువాలతో ఘన సత్కారం చేసింది.కార్యక్రమంలో తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది, సేవసమితి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి పదో తరగతి స్నేహితుల ఆర్థిక సాయం



**సామాన్యుడి అస్త్రం హుజురాబాద్** "జమ్మికుంట మండలం నాగంపేట్ గ్రామానికి చెందిన సోమల్ల హరీష్ ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఇటీవల ఆత్మహత్యాయత్నం చేసుకోవడం జరిగింది. ఈ నేపథ్యంలో హరీష్ కుటుంబాన్ని పదో తరగతి మిత్రులు మరియు విద్యార్థి నాయకులు పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, తమ వంతుగా ?26,000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పదో తరగతి మిత్రులు పల్లెర్ల శ్రీకాంత్ గౌడ్, బొమ్మిదేని అజయ్, కనుమల్ల వెంకటేష్, కుర్రి అభిషేక్, బుర్ర వంశీ పాల్గొన్నారు. విద్యార్థి నాయకులు సింగిరెడ్డి రంజిత్ రెడ్డి, గట్టు సాయిరాం, సందీప్ పాల్గొన్నారు

# వైద్యం కోసం వచ్చిన ప్రజలకు అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆకలి తీర్చినా జనగామ జిల్లా ట్రాన్స్ జెండర్స్ అధ్యక్షురాలు ఓరుగంటి ఉష





**సామాన్యుడి అస్త్రం జనగామ** జనగామ జిల్లా ఆసుపత్రి వద్ద వైద్యం కోసం వచ్చిన ప్రజలకు మానవతా దృక్పథంతో జనగామ జిల్లా ట్రాన్స్ జెండర్స్ అధ్యక్షురాలు ఓరుగంటి ఉష మానవతా దృక్పథంతో మహా అన్న సమర్పణ నిత్యవసర సరుకులు బియ్యం ఆర్థిక సహాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజుమాట్లాడుతూ జనగామ జిల్లా ట్రాన్స్ జెండర్స్ ఓరుగంటి ఉష జనగామ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో సందర్భం వచ్చినప్పుడల్లా మహా అన్నదానం అన్న సమర్పణ నిత్యవసర సరుకులు అందించి ఆదర్శంగా నిలిచారని తానే స్వయంగా అనాధలకు ఆహారాన్ని తినిపించి మానవత్వాన్ని చాటుకున్నారని కరోనా కష్టకాలంలో కూడా అనేక సేవా కార్యక్రమాలు చేసి మానవత్వాన్ని చాటుకున్నారని జనగామ అమ్మ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలకు తమ ఎప్పుడు అవసరం ఉన్నప్పుడల్లా సహాయం చేస్తామని తెలియజేయడం జరిగింది ప్రతి ఒక్కరూ సామాజిక సేవా కార్యక్రమాలలో ప్రజలు యువత నిరుపేద కుటుంబాలకు నిరాశ్రయులకు అనాధలకు అండగా నిలిచేందుకు మీ మీ గ్రామ స్థాయి మండల స్థాయి నియోజకవర్గస్థాయిలో ప్రజలు యువత ఒకే తాటిపై వచ్చి కలిసికట్టుగా సామాజిక సేవా కార్యక్రమంలో భాగస్వాములై నిరాశ్రయులకు అనాధలకు అండగా నిలువాలని ప్రజలకు పిలుపునిచ్చారు ఈ సేవ కార్యక్రమంలో జనగామ అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కొయ్యడ రవి, బింగి నరసింహులు, మద్దెల కార్తీక్, గుర్రం అనిల్, ఎండి అప్పు, ఉల్లెంగుల మనీ, కొయ్యడ నాని, తేజ, దేవేందర్, బంటి, పప్పు తదితరులు పాల్గొన్నారు

# నవంబర్ 30న ఛలో జనగామ గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం జి ఎమ్ పి ఎస్

**సామాన్యుడి అస్త్రం జనగామ** జనగామ జిల్లా 3వ మహాసభను జయప్రదం చేయండి గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం జనగామ జిల్లా 3వ మహాసభ జనగామ పట్టణ కేంద్రంలో కామాక్షి ఫంక్షన్హాల్ నందు 2025 నవంబర్ 30న జరుపుతున్నాము. ఈ సందర్భంగా జనగామ చౌరస్తా నుండి 10 గంటలకు ర్యాలీ జరుగుతుంది. ఈ మహాసభకు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం (జి ఎమ్ పి ఎస్) జనగామ జిల్లా కమీటి పిలుపునిస్తోంది. అలాగే జిల్లా మహాసభల విజయవంతనికి మీ వంతు ఆర్థిక, హార్ధిక సహాయ సహకారాలు అందించాలని కోరుతున్నాము. గత ప్రభుత్వం గొల్లకురుమల అందరికీ గొర్రెల పంపిణీ చేస్తామని ప్రకటించి కొంతమందికి ఇచ్చి మరి కొంత మందితో డి.డి.లు కట్టించుకుని గొర్రెలు పంపిణి చేయకుండా మోసం చేసింది. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలలో గొల్ల కురుమలకు గొర్రెల పంపిణికి బదులుగా రెండు లక్షల రూపాయలు నగదు బదిలీ చేస్తామని కామారెడ్డి బి.సి డిక్లరేషన్ లో ప్రకటించింది. అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్నప్పటికీ గొర్రెల పంపిణి చేయలేదు. నగదు బదిలీ ఇవ్వలేదు. పైగా గతంలో అప్పులు చేసి డీ.డీ.లు కట్టిన వారికి వారి డబ్బులు వారికి వాపస్ చేసి గొల్ల కురుమలకు తీరని అన్యాయం చేశారు. మన సంఘం పోరాటాల ఫలితంగా గొర్రెల, మేకలకు సాధించుకున్న నట్టల మందును గత ప్రభుత్వాలు సంవత్సరానికి ఎమూడుసార్లు అందించేవి. ఈ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి ఇప్పటికీ ఒక్కసారి కూడా ఇవ్వలేదు. మూగజీవాలకు వస్తున్న ఇతర రోగాలకు కూడా పశు వైద్యశాలలో సరైన మందులు అందుబాటులో ఉండడం లేదు. జిల్లాలో పశువైద్యశాలలో ఖాళీ పోస్టు పూర్తి చేయలేదు. జిల్లావ్యాప్తంగా కుక్కలదాడులలో, రకరకాల ప్రమాదాలలో వందలాది గొర్రెలు చనిపోతున్నాయి ప్రభుత్వం వాటికి ఇన్సూరెన్స్ కల్పించడం లేదు. ప్రమాదవశాత్తు మరణించిన గొర్ల కాపరులకు ఎక్స్ గ్రేషియా ఇవ్వడం లేదు. అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలకు గొల్లకురుమల పట్ల, వృత్తిదారుల సంక్షేమపట్ల నేటికి ఒక స్పష్టమైన విధానం లేదు. గ్రామాలలో గొర్రెల పెంపకందారుల సహకార సంఘాల పదవీకాలం ముగిసి ఏండ్లు గడుస్తున్నా ఎన్నికలు జరపకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు. జిల్లావ్యాప్తంగా గొర్లకాపారులు రాత్రి నిద్రిస్తున్న సమయంలో దుండగులు వచ్చి గొర్లకాపరులపై దాడి చేసి గొర్లను ఏతుకెల్లుతున్నారు గొర్లకాపరులకు రక్షణ చట్టం తీసుకరావాలి. ముంత తూపాన్ లో నష్టపోయిన గొర్లకాపరులను ఆదుకోవాలి. సంఘం పోరాటం ద్వారా సాధించుకున్న 559, 1016 జీవోలను ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయి. ఈ మహాసభలో గొల్లకురుమ వృత్తిదారులు ఎదుర్కొంటున్న అన్నిసమస్యలను చర్చించి భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేయనున్నాం. ఈ మహాసభకు వచ్చేవారు గొంగడి, డొలు వాయిద్యాలతో రాగలరు. కావున ఈ మహాసభ జయప్రదంకై అన్ని రకాలుగా సహకరించి జయప్రదం చేయాలని కోరుతున్నాము. గొరె్రలు, మేకల పెంపకందార్ల సంఘం జి ఎమ్ పి ఎస్)



# సిరిసిల్ల కార్మికులకు ఉపాధి మహిళలకు ఆత్మ గౌరవం

**ప్రభుత్వ పథకాల్లో మహిళలకు ప్రాధాన్యత**

**అర్హులైన ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తాం**

**మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**




**రాజన్న సిరిసిల్ల :** ఇందిరా మహిళా శక్తి చీరల ఉత్పత్తి పథకంతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కార్మికులకు ఉపాధి దొరుకుతుందని, మహిళల ఆత్మ గౌరవానికి తోడ్పడుతుందని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ఇల్లంతకుంట రైతు వేదికలో "మహిళా ఉన్నతి.. తెలంగాణ ప్రగతి" కింద ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని వివరించారు. ప్రతి ప్రభుత్వ పథకం అమలులో మహిళలకు ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎస్ హెచ్ జీ ల నుంచి రుణాలు మంజూరు చేస్తుందని వెల్లడించారు. మహిళల ఆర్థిక ప్రగతికి కోట్లాది రూపాయల లోన్లు ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. జిల్లాలోని సిరిసిల్లలో ఇందిరా మహిళాశక్తి చీరలు తయారై రాష్ట్ర మంతా పంపిణీ చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. 32 జిల్లాల నుంచి ఎస్ హెచ్ జీ ల బాధ్యులు వచ్చి చీరల తయారీ విధానం, దశలు, రంగులు, నాణ్యత చూసి ఆనందం వ్యక్తం చేశారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన, మరమ్మత్తుల పనులు అమ్మ ఆదర్శ పాఠశాల కింద మహిళా సంఘాలకు అందించామని తెలిపారు.ఎస్ హెచ్ జీ ల్లో ప్రస్తుతం 18- 59 ఏండ్ల వారికి అవకాశం ఉందని, ప్రభుత్వం ఇప్పుడు 15-18 ఏండ్ల కిశోర బాలికలకు, 60 ఏండ్ల వయసు పైబడిన వారికి కూడా సంఘాలు ఏర్పాటు చేసే అవకాశం కల్పించిందని తెలిపారు. సంఘాల్లోని మహిళలకు రుణ బీమా, ప్రమాద బీమా అమలు చేస్తుందని, రూ. రెండు లక్షల వరకు రుణ బీమా, రూ. 10 లక్షల చొప్పున ప్రమాద బీమా మంజూరు చేసిందని వెల్లడించారు. జిల్లాలో కొత్తగా 5560 మంది ఎస్ హెచ్ జీల్లో చేరారని తెలిపారు.అంగన్వాడీ ఆశా కార్యకర్తలతోపాటు ఇప్పుడు ఎస్ హెచ్ జీ సభ్యులకు యూనిఫాం చీరలు పంపిణీ చేస్తున్నామని ఎమ్మెల్యే, ఇంచార్జి కలెక్టర్ పేర్కొన్నారు.

## జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా ని ని సత్కరించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి




**సామాన్యుడి అస్త్రం జనగామ** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జల్ సంచయ్ జన్ భాగిదారీ కార్యక్రమంలో సౌత్ జోన్ లో జనగామ జిల్లా మూడవస్థానాన్ని సాధించింది. జనగామ జిల్లాలో జల సంరక్షణ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసినందుకు,జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా ని జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి మర్యాదపూర్వకంగా అభినందనలు తెలుపుతూ పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

## టీఎస్‌జేయూ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శిగా గన్ను కార్తీక్



**సామాన్యుడి అస్త్రం జనగామ** జనగామ : తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శిగా గన్ను కార్తీక్ను నియమిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు ఉప్పలంచి నరేందర్ పేర్కొన్నారు. పట్టణంలో కెమిస్ట్ భవన్‌లో యూనియన్ గౌరవ అధ్యక్షుడు ఎం.శివకుమార్, గౌరవ సలహాదారుడు చీల కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో కార్తీక్కు నియామక పత్రం అందజేశారు. అదేవిధంగా కార్యనిర్వహణ కార్యదర్శిగా తుంగ కౌశిక్ ను నియమించారు. ఈ సమావేశంలో కార్యవర్గ సభ్యులు పలు తీర్మాణాలు చేశారు. గతంలో ఇక్కడ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పని చేసిన బొమ్మగాని శ్రీకాంత్ గౌడ్ రాష్ట్ర కమిటీకి, చీల కిరణ్కు జాతీయ కమిటీకి సిఫార్స్ చేస్తూ తీర్మానించారు. అలాగే రాబోయే రోజుల్లో జర్నలిస్టుల సమస్యలపై పోరాటాలు నిర్వహించడంతో పాటు సామాజిక కార్యక్రమాల్లో జిల్లా కమిటీ ముందజలో నడిచే విధంగా పలు ప్రణాళికలు రూపొందించారు. సమావేశంలో టీఎస్‌జేయూ జిల్లా కోశాధికారి కొన్నె ఉపేందర్, టీఎస్‌జేయూ జిల్లా ఉపాధ్యక్షులు గంగిశెట్టి మహేశ్‌కుమార్, గుడికందుల కృష్ణ, చిటుకుల ఆంజనేయులు, సహాయ కార్యదర్శి పి.రాజు, కార్యవర్గ సభ్యులు కొండ శ్రీనివాస్, పి.అనీల్‌బాబు, గుండా రాజు, సల్ల రవీందర్, అఫ్రోజ్, ఓంకార్, రమేశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

**విద్యార్థులు మంచిగా చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలి**

**ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**బోయినపల్లి కేజీబీవీలో ఆకస్మిక తనిఖీ**

**రాజన్న సిరిసిల్ల :** విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం ఇవ్వాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ను ఇంచార్జి కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా స్టోర్ రూమ్ లో ఆహార సామగ్రి, కోడి గుడ్లు కూరగాయలు పరిశీలించారు మెనూ ప్రకారం చికెన్, మటన్ కోడి గుడ్లు ఇస్తున్నారా అని ఆరా తీశారు. విద్యార్థులు పోషకాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని వివరించారు ఈ సందర్భంగా విద్యాలయం లో 6వ, 9 వ తరగతి విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు విద్యార్థులందరూ చదువుపై శ్రద్ధపెట్టాలని, ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు తాము అనుకున్న ఉద్యోగాలు,ఉన్నత స్థానాలకు ఎదగాలని పిలుపునిచ్చారు. ఆర్థికంగా స్థిరపడాలని ఆకాంక్షించారు.విద్యాలయం ఆవరణ నిత్యం పరిశుభ్రంగా ఉండాలని, ఏమైనా ఇబ్బందులు ఉంటే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని సూచించారు.

**పీ హెచ్ సీ తనిఖీ**

బోయినపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది హాజరు, ఓపీ, మందుల రిజిస్టర్, వ్యాక్సిన్ గది, మందులు ఇచ్చే గదిని పరిశీలించారు. దవాఖా నలో అందుతున్న వైద్య సేవలపై రోగుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు గర్భిణీలు అందరూ ప్రభుత్వ దవాఖానల్లో పేర్లు నమోదు చేసుకునేలా చూడాలని, ఇక్కడ అందుతున్న సేవలు వసతులపై క్షేత్ర స్థాయిలో వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని, నిరంతరం పరీక్షలు చేసి వైద్యం అందించాలని సూచించారు సర్కార్ దవాఖానల్లోనే ప్రసవాలు చేసుకునేలా ప్రోత్సహించాలని పేర్కొన్నారు ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహించి, సీజనల్ వ్యాధులు తదితర అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు.

## గ్రామీణ రహదారులకు మహర్దశ మంగంపల్లి అల్వాల రోడ్డు

**వనపర్తి :** పెద్దమందడి మండలంలోని పలు గ్రామీణ రహదారులకు మహర్దశ చేకూరింది. రూ. 5 కోట్ల రూపాయలతో పెద్దమందడి మండలం మంగంపల్లి గ్రామం నుంచి అల్వాల గ్రామం వరకు.రూ 5 కోట్ల రూపాయలతో గట్ల కానాపురం నుంచి అల్వాల క్రాస్ రోడ్డు వరకు రోడ్డు నిర్మాణం పనులక ఈ వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామ గ్రామానికి పక్కా రోడ్ల నిర్మాణం జరుగుతుందని దీంతో గ్రామీణ రవాణా వ్యవస్థ మెరుగుపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు నూతన వస్త్రాల అందించిన ఎమ్మెల్యే

**వనపర్తి :** పెద్దమందడి మండలం మంగంపల్లి గ్రామా తండాకు చెందిన ఉన్స్ వాత్ దేవి, ఉన్సా వత్ శంకరమ్మ ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే వారికి నూతన వస్త్రాలను అందించి అభినందించారు.మంగంపల్లి గ్రామానికి చెందిన గుజ్జుల చెన్నమ్మ నూతన గృహప్రవేశానికి సైతం ఎమ్మెల్యే హాజరై నూతన వస్త్రాలను అందించి ఇందిరమ్మ

# షుగర్ ఉన్నవాళ్లు ఊరగాయ పచ్చళ్లు తినొచ్చా!



దయాబెటిస్ అనేది రక్తంలో గ్లూకోజ్ లేదా బ్లడ్ షుగర్ చాలా ఎక్కువగా ఉన్నప్పుడు వచ్చే వ్యాధి. ఈ రోజుల్లో జీవనశైలి కారణంగా ఈ వ్యాధి వస్తుంది. దేశంలో కోట్లాది మంది ఈ వ్యాధితో బాదపడుతున్నారు.తల్లిదండ్రులకు దయాబెటిస్ ఉంటే.. పిల్లలకు కూడా అది వచ్చే ప్రమాదం ఉంది. ప్రస్తుత జీవనశైలి, ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమకు దూరంగా ఉండటం, ఊబకాయం మొదలైనవి దయాబెటిస్‌కి కారణాలు. ఇక, షుగర్ ఉన్నవారు తినే ఆహారం విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. ఏది పడితే అది తింటే కుదరదు. ఏదైనా తినకూడనది తింటే రక్తంలో షుగర్ లెవల్స్ అమాంతంగా పెరుగుతాయి. ఇంకా, దయాబెటిస్ రోగులకు ఓ డౌట్ ఉంటుంది. అందరు ఎంతో ఇష్టపడే ఊరగాయ పచ్చళ్లు మేం తినొచ్చా అని. ఈ విషయంలో డాక్టర్ కిరణ్ గంగా క్లారిటీ ఇచ్చారు. ఆయన ఓ యూట్యూబ్ ఛానెల్‌కి ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ ఇంటర్వ్యూలో దయాబెటిస్ రోగులు పచ్చళ్లు తినొచ్చా, తింటే ఏమవుతుంది? రక్తంలో షుగర్ లెవల్స్ పెరుగుతాయా అన్న విషయాలపై క్లారిటీ ఇచ్చారు. షుగర్ రోగులు ఊరగాయలు తినాలనుకుంటే ఎలా తినాలో కూడా ఆయన చెప్పారు. ఆ పూర్తి వివరాలపై ఇప్పుడు ఓ లుక్కేద్దాం.ఆహారం రుచిగా అనిపించకపోతే.. మనలో చాలా మంది ఊరగాయను వేసుకుని తింటుంటాం. ఇది ఆహారం రుచిని పెంచుతుంది. ఊరగాయ అంటేనే చాలా మంది నోళ్లల్లో నీళ్లు ఊరతాయి. మామిడి, ఉసిరి, టమాటా, అల్లం, పండు మిర్చి, కాకర కాయ ఇలా చెప్పుకుంటే పోతే ఎన్నో పచ్చళ్లు మన ఇళ్లల్లో తయారు చేసుకుంటారు. ఊరగాయల్లో పేగులకు మేలు చేసే మంచి బ్యాక్టీరియా ఉంటుందని డాక్టర్ చెబుతున్నారు. అంతేకాకుండా కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉంటాయి. అయితే, దయాబెటిస్ రోగుసు ఊరగాయలు తింటే రక్తంలో షుగర్ లెవల్స్ పెరుగుతాయని నమ్ముతారు. ఇందులో నిజమెంత? ఊరగాయలు మంచి పులియబెట్టిన ఆహారం అని డాక్టర్ అంటున్నారు. కానీ వాటిలో చాలా ఉప్పు అంటే సోడియం, నూనె ఉంటాయి. సాధారణంగా ఊరగాయలు తినేటప్పుడు.. ఇతర ఆహార పదార్థాల్లో ఉప్పు తినడం ఆపరు. దీంతో.. ఊరగాయతో పాటు ఇతర ఆహారాలు తినడం వల్ల ఎక్కువ ఉప్పును తీసుకుంటాం.

పాత రోజుల్లో అన్నం లేదా చపాతీలో ఊరగాయ తినేవాళ్లు. అయితే, ఈ రోజుల్లో చిప్స్ , పాపడ్, కూరలు, వేయించిన ఆహారాలతో పాటు ఊరగాయలు తీసుకుంటున్నారు. దీంతో, గతంలో కంటే ఎక్కువగా ఉప్పును తీసుకుంటున్నారు. దీంతో శరీరంలో ఉప్పు శాతం చాలా ఎక్కువైపోతుంది. ఎక్కువ ఉప్పు తినడం వల్ల అధిక రక్తపోటు వస్తుంది. కానీ, చాలా మంది దీని లైట్ తీసుకుంటారు. రక్తపోటు వల్ల కిడ్నీ, గుండె సంబంధిత వ్యాధులు వచ్చే ముప్పు పెరుగుతుంది. దయాబెటిస్ ఉన్నవారికి ఇప్పటికే రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని డాక్టర్ వివరిస్తున్నారు. దయాబెటిస్ ఉన్నవాళ్లు నిరంతరం ఊరగాయలు తీసుకుంటే, వారి అధిక రక్తపోటు ఇన్సులిన్ నిరోధకతకు దారితీస్తుంది. ఇది పరోక్షంగా మధుమేహ వ్యాధిగ్రస్తులను ప్రభావితం చేస్తుంది.

# ఎండు ద్రాక్ష ప్రయోజనాలు





ఈ రోజుల్లో అధిక బరువు చాలామందిని వేధిస్తున్న సాధారణ సమస్య. యువతలో చాలామంది ఈ సమస్యతో బాధపడుతున్నారు. అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, జీవనశైలి బరువు పెరగడానికి ప్రధాన కారణాలు. బరువు తగ్గించుకోవడానికి జిమ్‌లలో గంటల తరబడి వ్యాయామం చేసినా, సరైన ఫలితాలు కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో నల్ల ఎండ ద్రాక్షను రోజూ ఉదయాన్నే తీసుకోవడం, వాటిని నానబెట్టిన నీటిని తాగడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. ఇందులో ఉండే ఐరన్.. ఇవి ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి సహాయపడుతుంది. క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల హిమోగ్లోబిన్ స్థాయి పెరుగుతుంది. రక్తహీనతను నివారించవచ్చు. వీటిలో అధిక ఫైబర్ కంటెంట్ మలబద్ధకం, గ్యాస్ వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇవి కడుపును శుభ్రంగా ఉంచి, ప్రేగుల కదలికలను మెరుగుపరుస్తాయి. ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో వీటిని తీసుకోవడం వల్ల కాలేయం శుభ్రపడి, శరీరం నుండి విష పదార్థాలు బయటకు వెళ్లిపోతాయి. నల్ల ఎండుద్రాక్షలో పాలీఫెనాల్స్, ఫ్లేవనాయిడ్లు, ఫినాలిక్ ఆమ్లాలు వంటి యాంటీఆక్సిడెంట్లు అధికం కావడం వల్ల అవి శరీరంలోని హానికరమైన ఫ్రీ రాడికల్స్‌ను తటస్థీకరించి, ఆక్సీకరణ ఒత్తిడిని, మంటను తగ్గిస్తాయి. ఇది గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. నల్ల ఎండుద్రాక్షలో ముఖ్యంగా క్వెర్సెటిన్, కాటెచిన్స్ వంటి ఫ్లేవనాయిడ్లు ఉన్నాయి. ఇవి రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి, మంటను తగ్గిస్తాయి, రక్తపోటు, కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. తద్వారా గుండెపోటు, స్ట్రోక్స్ వంటి గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. నానబెట్టిన నల్ల ఎండుద్రాక్షలో డైటరీ ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది, మలబద్ధకాన్ని నివారిస్తుంది. ఫైబర్ మలానికి బలాన్ని అందించి, ప్రయోజనకరమైన గట్ బ్యాక్టీరియా పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. నల్ల ఎండుద్రాక్షలో ఫ్రక్టోజ్, గ్లూకోజ్ వంటి సహజ చక్కెరలు కూడా ఉన్నాయి. ఇవి తక్షణ శక్తిని అందిస్తాయి, జీర్ణ సంబంధిత అసౌకర్యాన్ని తగ్గిస్తాయి. నల్ల ఎండుద్రాక్షలో కాల్షియం సమృద్ధిగా ఉంటుంది. ఇది బలమైన, ఆరోగ్యకరమైన ఎముకలను నిర్వహించడానికి అవసరమైన ఖనిజం. నానబెట్టిన నల్ల ఎండుద్రాక్షను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల బోలు ఎముకల వ్యాధి వంటి ఎముకల వ్యాధులు నివారించబడతాయి, ఎముక సాంద్రత పెరుగుతుంది. వృద్ధులలో పగుళ్లు, ఎముక సంబంధిత గాయాల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. నల్ల ఎండుద్రాక్షలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఇది ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి, శరీరంలో ఆక్సిజన్ రవాణాకు అవసరమైన ఖనిజం. ఐరన్ లోపం రక్తహీనత, అలసట, బలహీనతకు దారితీస్తుంది. మీ ఆహారంలో నానబెట్టిన నల్ల ఎండుద్రాక్షను చేర్చుకోవడం వల్ల ఐరన్ స్థాయిలు పెరుగుతాయి. రక్తహీనత లక్షణాలను నివారించడంలో లేదా తగ్గించడంలో సహాయపడుతుంది. నల్ల ఎండుద్రాక్షలో విటమిన్ సీ, విటమిన్ బీ6, జింక్.. అధికం. ఇవి రోగనిరోధక శక్తి, అంటురోగాల నుండి రక్షించడానికి అవసరం. నానబెట్టిన నల్ల ఎండుద్రాక్షను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రోగనిరోధక వ్యవస్థ బలపడుతుంది. రోగాల బారిన పడే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. జలుబు, దగ్గు, ఇతర వ్యాధుల నుండి రక్షణ లభిస్తుంది.

# కడుపులోని బిడ్డ ఎముకల పుష్టికి ఇవి తీసుకోండి



ప్రెగ్నెన్సీ కన్‌ఫామ్ అవ్వగానే మంచి ఫుడ్ తీసుకోవడమనేది చాలా ముఖ్యం. కేవలం వారి తల్లీ ఆరోగ్యమే కాకుండా వారి కడుపులోని బిడ్డ ఆరోగ్యం గురించి కూడా ఆలోచించాలి. అందుకే, సరైన ఫుడ్స్ తీసుకోవడం మంచిది. బ్యాలెన్స్‌డ్ డైట్ తీసుకోవాలి. పండ్లు, కూరగాయలు, హోల్ గ్రెయిన్స్, లీన్ ప్రోటీన్, డెయిరీ ప్రోడక్ట్స్ తీసుకోవాలి. ఇలా తీసుకోవడం వల్ల పిల్లలకి కావాల్సిన పోషకాలన్నీ అందుతాయి. ఇందులో ఒక్కో రకం ఫుడ్ ఒక్కో పోషకాలని అందిస్తాయి. అందులో భాగంగా కడుపులోని బిడ్డ ఎముకలు ఆరోగ్యంగా ఉండేందుకు ఏం తింటే మంచిదో చెబుతున్నారు డైటీషియన్ ఇందు. ఆవిడ ప్రకారం, కొన్ని ఫుడ్స్ తినడం వల్ల పిల్లల్లో ఎముకల ఆరోగ్యం మెరుగ్గా మారుతుంది. ఎముకలు బలంగా మారి ఎదుగుదల బాగుంటుంది. ఇది తల్లీకి, తల్లీ కడుపులోని బిడ్డకి కూడా మంచివి.రాగులు ప్రెగ్నెన్సీలో తినడం ఎంతో మంచిది. ఇందులో కాల్షియంతో పాటు ఐరన్, ఫైబర్‌లు పుష్కలంగా ఉంటాయి. ఇవన్నీ కూడా కడుపులోని బిడ్డ ఎముకల ఆరోగ్యానికి చాలా మంచిది. అంతేకాకుండా, అనీమియా, జీర్ణ సమస్యలు లేకుండా చేస్తాయి. ఇందులోని లో గ్లైసెమిక్ ఇండెక్స్ బ్లడ్ షుగర్ లెవల్స్‌ని మ్యానేజ్ చేస్తాయి. అయితే, వీటిని అలానే పచ్చిగా తీసుకోకుండా ఉడికించి తీసుకోండి. నట్స్ కూడా ప్రెగ్నెన్సీలో చాలా మంచివి. ఇందులో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్, విటమిన్స్, మినరల్స్ ఉంటాయి. ఇవన్నీ కూడా బిడ్డ బ్రెయిన్ హెల్త్‌కి చాలా మంచివి. వాల్‌నట్స్, ఆల్మండ్స్, జీడిపప్పు, పల్లీలు వంటివి తినాలి. ఇందులో ఫొలేట్, జింక్, ఫైబర్స్ ఉంటాయి. ఇవన్నీ కూడా హెల్దీ ప్రెగ్నెన్సీకి చాలా మంచివి. అయితే, తక్కువ మోతాదులో తినాలి. దీంతో పాటు ప్లెయిన్‌గా తీసుకోవాలి. ఉప్పుతో కలిపి వేయించి తీసుకోవడం మంచిది కాదు. పెరుగు కూడా ప్రెగ్నెన్సీలో మంచిది. ఇందులో పాశ్చురైజ్డ్ మిల్క్‌తో తయారైన పెరుగుని తీసుకుంట్టట ఎలాంటి సమస్యలు రాకుండా ఉంటాయి. ఇందులో కాల్షియం, ప్రోటీన్, ప్రోబయోటిక్స్ ఉంటాయి. ఇవన్నీ బిడ్డ ఎదుగుదలకి చాలా మంచిది. దీని వల్ల జీర్ణ సమస్యలు తగ్గిస్తాయి. ఇమ్యూన్ సిస్టమ్‌ని బలంగా మారుస్తాయి. ఇందులోని కాల్షియం బిడ్డ ఎముకల ఆరోగ్యానికి ఎంతో మంచిది. అయితే, పంచదార లేని పెరుగు తీసుకోవడం మంచిది. అంజీర్ కూడా ప్రెగ్నెన్సీలో చాలా మంచివి. ఇందులో ఎక్కువగా ఫైబర్ ఉంటుంది. దీని వల్ల మలబద్ధకం తగ్గుతుంది. అంతేకాకుండా, ఇందులోని ఐరన్ కారణంగా అనీమియా రాకుండా ఉంటుంది. ఇందులోని కాల్షియం, మెగ్నీషియంలు ఎముకల ఆరోగ్యానికి చాలా మంచివి.రోజుకి రెండు లేదా 4 తినడం మంచిది. ఎక్కువగా తీసుకుంటే ఇందులోని పంచదార శాతం మంచిది. డ్రై అంజీర్‌ని నీటిలో నానబెట్టి తీసుకోవచ్చు. దీంతో జీర్ణ సమస్యలు కూడా తగ్గుతాయి. అంజీర్‌లోని కాల్షియం బిడ్డ ఎదుగుదలకి చాలా మంచిది. పెసల్లో కూడా పుష్కలమైన పోషకాలు ఉంటాయి. ఫోలేట్, ప్రోటీన్, ఫైబర్, ఐరన్‌లు ఉంటాయి. వీటితో పాటు కాల్షియం కూడా ఉంటుంది. ఈ లాభాలని పొందేందుకు రెగ్యులర్‌గా తీసుకోవడం మంచిది. దీని వల్ల రక్తహీనత, మలబద్ధకం వంటి సమస్యలు దూరమవుతాయి.

# దయాబెటిస్‌పై కొత్త దృష్టికోణం



చాలా మంది తల్లిదండ్రులు చిన్నారులు ఎక్కువ చక్కెర తింటే దయాబెటిస్ వస్తుందని నమ్ముతారు. అయితే, వైద్య నిపుణుల ప్రకారం, చక్కెర తినడం టైప్ 1 లేదా టైప్ 2 దయాబెటిస్‌కి ప్రధాన కారణం కాదు. వాస్తవానికి, దయాబెటిస్‌కి ప్రధాన కారణాలు జన్యుశాస్త్రం, జీవనశైలి, ఎక్కువ స్క్రీన్ సమయం మరియు తక్కువ శారీరక కదలికలలో ఉంటాయి. చిన్నారులు ఎక్కువగా చాక్లెట్లు తింటారని కాదు, అసలు సమస్య ఎక్కువగా ప్రాసెస్ చేసిన ఆహారం, అధిక స్నాక్స్, మరియు కదలిక తక్కువగా ఉండడం వల్లనే ఈ వ్యాధి కేసులు పెరుగుతున్నాయి.ఇప్పటి పరిస్థితిలో, దయాబెటిస్ పెద్దల సమస్య మాత్రమే కాదు. చిన్నారులలో కూడా ఇది సాధారణ సమస్యగా మారింది. నిపుణులు చెబుతున్నారు, చిన్నారులు ఎక్కువగా గాడ్జెట్‌లతో సమయం గడుపుతున్నారు, వ్యాయామం తక్కువగా చేస్తున్నారు, అధిక కేలరీ, తక్కువ పోషకాలతో కూడిన ఆహారం తింటున్నారు. దీని వల్ల శరీరం ఇన్సులిన్‌ను సమర్థవంతంగా ఉపయోగించలేకపోతుంది, ఫలితంగా ఇన్సులిన్ నిరోధకత పెరుగుతుంది. అందువల్ల తల్లిదండ్రులు పిల్లల్లో దయాబెటిస్ హెచ్చరికల సంకేతాలను గుర్తించి, ముందుగానే చర్యలు తీసుకోవాలి.టైప్ 1 దయాబెటిస్ రోగనిరోధక వ్యవస్థ పొరపాటుగా ఇన్సులిన్ ఉత్పత్తి చేసే కణాలను దాడి చేసినప్పుడు వస్తుంది. దీని కారణం చక్కెర తినడం కాదు. ఈ వ్యాధికి జన్యుశాస్త్రం, కుటుంబ చరిత్ర కూడా కీలక పాత్ర పోషిస్తాయి. మరోవైపు, టైప్ 2 దయాబెటిస్ పెద్దల వ్యాధి మాత్రమే కాదు. తక్కువ శారీరక కదలిక, అధిక స్క్రీన్ సమయం, ప్రాసెస్ చేసిన ఆహారం, అధిక చక్కెర పానీయాలు పిల్లల్లో ఈ వ్యాధి ప్రమాదాన్ని పెంచుతున్నాయి.పిల్లల్లో దయాబెటిస్ నివారణ కోసం కొన్ని సూత్రాలు పాటించాలి. స్క్రీన్ సమయాన్ని తగ్గించి, గాడ్జెట్‌ల బదులు ఆటలు, శారీరక కదలికలను ప్రోత్సహించడం ముఖ్యం. ప్రతి రోజు కనీసం 60 నిమిషాలు క్రీడలు లేదా సాదాసీదా ఆటలు చేయించాలి. ఆహార నాణ్యతపై దృష్టి పెట్టాలి. చక్కెర పానీయాల బదులు కూరగాయలు, తృణధాన్యాలు, లీన్ ప్రోటీన్, నీరు వంటి ఆరోగ్యకరమైన ఆహారం ఇవ్వడం ముఖ్యమే. అలాగే, కుటుంబంలో ఎవరికైనా మధుమేహ చరిత్ర ఉంటే, పిల్లల్లో రక్తంలో చక్కెర పరీక్షలు, అధిక దాహం, అనుకోని బరువు తగ్గడం వంటి లక్షణాలను నిత్యం గమనించడం అవసరం.



## బుల్లితెర నుంచి యూట్యూబ్‌కి.. మళ్లీ ప్రేక్షకుల ముందుకి అమృతం సీరియల్

తెలుగు టీవీ చరిత్రలో ఐకానిక్‌గా నిలిచిన కామెడీ సిట్‌కామ్ 'అమృతం' ప్రసారమై ఇటీవలే 24 ఏండ్లు పూర్తి చేసుకున్న విషయం తెలిసిందే. అయితే ఈ సీరియల్‌ను మళ్లీ ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు నిర్వహాకులు. యూట్యూబ్ వేదికగా అమృతం అనే ఛానల్ పేరుతో ఈ సిట్‌కామ్‌ని రీమాస్టర్డ్ వెర్షన్‌లో అందుబాటులోకి తీసుకువస్తున్నారు. నవంబర్ 24 నుంచి ప్రతిరోజు రెండు ఎపిసోడ్‌లను యూట్యూబ్ వేదికగా వదలనున్నట్లు టీమ్ పంచుకుంది. ఇక ఈ సీరియల్ కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 2001 నవంబర్ 18న జెమిని టీవీలో ప్రారంభమైన ఈ సిట్‌కామ్ 2007 నవంబర్ 18 వరకు విజయవంతంగా ప్రసారమైంది. ఆరు సంవత్సరాలలో దాదాపు 313 ఎపిసోడ్‌లతో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించింది. ప్రముఖ నిర్మాత, రచయిత గుణ్ణం గంగరాజు ఈ హాస్య ధారావాహికను సృష్టించి, నిర్మించగా.. అమృతం పాత్రలో శివాజీ రాజా, నరేష్, హర్షవర్ధన్ కాలానికి అనుగుణంగా నటించారు.



## ఓ అభిమాని నా గురించి ఓ పుస్తకం రాశాడు

రామ్‌పోతినేని, మహేష్ బాబు కాంబోలో రాబోతున్న లేటెస్ట్ మూవీ 'ఆంధ్రా కింగ్ తాలూకా'. ఇందులో స్టార్ హీరో ఉపేంద్ర ప్రధాన పాత్రలో కనిపించబోతున్నాడు. ఇక ఆయన ఫ్యాన్‌గా ఈ సినిమయాలో రామ్ పోతినేని కనిపించబోతున్నట్లు టాక్. హీరోయిన్‌గా భాగ్యశ్రీబోర్సే నటిస్తోంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ మూవీ నుంచి విడుదలైన పోస్టర్స్, సాంగ్స్, టీజర్, ట్రైలర్ అన్ని ప్రేక్షకుల్లో మంచి రెస్పాన్స్‌ను దక్కించుకున్నాయి. ఈ సినిమా నవంబర్ 27న థియేటర్స్‌లోకి రాబోతుంది. ఈ నేపథ్యంలో.. తాజాగా, ప్రమోషన్స్ జోరు పెంచిన ఉపేంద్ర తన అభిమానుల గురించి చెప్పారు. మీ జీవితంలో ఎదురైన పిచ్చి అభిమాని ఎవరైనా ఉన్నారా? అని యాంకర్ అడగ్గా.. దానికి ఉపేంద్ర సమాధానమిస్తూ.. 'నా జీవితంలో చాలామంది అభిమానులు ఉన్నారు. అందులో ఒకతను మురళి. నా సినిమాలన్నింటినీ పిచ్చిగా చూశాడు. తన పెళ్లికి కూడా రమ్మని పిలిస్తే.. పాతిక సంవత్సరాల క్రితం వెళ్లాను. నేను అది మాత్రమే ఆయన కోసం చేశాను. కానీ ఆయన నాకోసం ఇప్పటికీ ఏదో ఒకటి చేస్తూనే ఉంటాడు. నా పుట్టినరోజు వస్తే చాలు బ్యానర్లు కట్టి హడావిడి సృష్టిస్తాడు. అంతేకాకుండా వంద కిలోల పువ్వులు తీసుకొచ్చి పూలాభిషేకం చేస్తాడు. నేను ఏమైనా అంటే మీరు ఏమి మాట్లాడకండి.. సైలెంట్ కూర్చోండి ఇది మాకు పండగ అని అంటాడు. అలాగే ఒక అబ్బాయి నా గురించి పుస్తకం రాశాడు. నా ఏ సినిమా చూసి ఒక అబ్బాయి కంప్లీట్ డిప్రెషన్ నుంచి బయటకు వచ్చాడని చెప్పాడు. అంతేకాకుండా పదేళ్లపాటు ఎవ్వరితో మాట్లాడలేదట. ఇలాంటి వారు మంది ఉన్నారు. వారి ప్రేమను నేను ఏమ్ ఇచ్చి రుణం తీర్చుకోను" అని అన్నారు.

# చాంపియన్ నుంచి బిగ్ అప్డేట్

యంగ్ హీరో రోషన్, డైరెక్టర్ ప్రదీప్ అద్వైతం కాంబినేషన్‌లో వస్తున్న మూవీ 'చాంపియన్'. స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతోన్న ఈ చిత్రం నుంచి తాజాగా అప్డేట్ ఇచ్చారు మేకర్స్. ఇందులో హీరోయిన్‌గా అనస్వర రాజన్ 'చంద్రకళ' పాత్రలో నటిస్తున్నట్లు టీమ్ ఇప్పటికే అఫీషియల్ అనౌన్స్‌మెంట్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఇక తాజాగా అనస్వరకు సంబంధించిన మరో పోస్టర్ రిలీజ్ చేస్తూ.. ఆమె పాత్రకు సంబంధించిన స్పెషల్ గ్లింప్స్‌ను ఈనెల 22వ తేదీన రిలీజ్ చేయబోతున్నట్లు ప్రకటించారు. ఈ పోస్టర్‌లో హీరోయిన్ పల్లెటూరి అమ్మాయిల లంగావోణిలో కనిపిస్తుండగా.. చాంపియన్ చిత్రంలో ఆమె పాత్ర ఎలా ఉండబోతుందో అనే క్యూరియాసిటీ నెటిజనులలో నెలకొంది. కాగా.. జీ స్టూడియోస్, స్వప్న సినిమాస్, ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్స్ బ్యానర్స్‌పై నిర్మిస్తున్న ఈ చిత్రం నుంచి ఇప్పటికే వచ్చిన అప్డేట్స్ ఆకట్టుకోగా.. సినిమాపై భారీ హైప్ క్రియేట్ అయింది. ఇక చాంపియన్ చిత్రం క్రిస్మస్ స్పెషల్‌గా డిసెంబర్ 25న థియేటర్స్‌లో విడుదల కానుంది.



## ముగిసిన తొలి రోజు ఆట..

# సఫారీలదే పై చేయి

గువహటి వేదికగా భారత్‌తో జరుగుతున్న రెండో టెస్టు తొలి రోజు ఆటలో సౌతాఫ్రికా పై చేయి సాధించింది. మొదటి రోజు ఆట ముగిసే సమయానికి దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 6 వికెట్ల నష్టానికి 247 పరుగులు చేసింది. ప్రస్తుతం క్రీజులో ముత్తుసామి (25లి), వెర్రిన్ (1లి) ఉన్నారు. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ప్రోటీస్ జట్టుకు ఓపెనర్లు మార్క్రమ్ (38), రికెల్టన్ (35) శుభారంభాన్ని అందించారు. బ్యాటర్లకు అనుకూలంగా ఉండే విధంగా పిచ్ తయారు చేయడంతో తొలి వికెట్‌ను సాధించేందుకు భారత బౌలర్లు తీవ్రంగా శ్రమించారు. జస్ప్రీత్ బుమ్రా అద్భుతమైన బంతితో మార్‌క్రమ్‌ను ఔట్ చేయడంతో భారత్‌కు తొలి వికెట్ లభించింది. అనంతరం ట్రిస్టన్ స్టబ్స్ (49), కెప్టెన్ టెంబా బవుమా (41) నిలకడగా ఆడి ఇన్నింగ్స్‌ను నడిపించారు. అయితే రెండో సెషన్‌లో మాత్రం భారత బౌలర్లు పుంజుకున్నారు. ముఖ్యంగా స్పిన్నర్లు కీలక వికెట్లు పడగొట్టారు. రికెల్టన్, స్టబ్స్, ముల్డర్‌లను కుల్దీప్ యాదవ్ పెవిలియన్‌కు పంపగా.. బవుమాను జడ్డూ బోల్తా కొట్టించాడు. భారత బౌలర్లలో ఇప్పటివరకు కుల్దీప్ యాదవ్ మూడు వికెట్లు పడగొట్టగా.. జస్ప్రీత్ బుమ్రా, సిరాజ్, జడేజా తలో వికెట్ దక్కించుకున్నారు.



## ఒక గ్రూప్‌లో ఐదు జట్లు.. ఆతిథ్య దేశాలతో తలపడేది ఎవరంటే..?

వచ్చే ఏడాది భారత్, శ్రీలంక పురుషుల పొట్టి ప్రపంచకప్ టోర్నీ నిర్వహిస్తున్నాయి. ఫిబ్రవరి 7న విశ్వ క్రీడా సమరం ప్రారంభం కానున్న నేపథ్యంలో అంతర్జాతీయ క్రికెట్ మండలి(%×జజ%) ఇప్పటికే ఇరుదేశాల్లో కలిపి8 నగరాలను ఎంపిక చేసింది. తాజాగా టోర్నీలో ఆడనున్న 20 జట్లను నాలుగు గ్రూప్‌లుగా చేసింది ఐసీసీ. ఆతిథ్య జట్లైన టీమిండియా, శ్రీలంక గ్రూప్ దశలో కఠిన ప్రత్యర్థులతో తలపడనున్నాయి. ఈసారి కూడా దాయాదులైన భారత్, పాక్ ఒకే గ్రూప్‌లో ఉండడంతో మరో ఉత్కంఠ పోరుకోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. పొట్టి వరల్డ్ కప్ నిర్వహణ పనుల్లో వేగం పెంచింది ఐసీసీ. టోర్నీకి సమయం దగ్గరపడుతున్నందున వేదికలను ఖరారు చేసిన ఐసీసీ శనివారం 20 జట్లను గ్రూప్‌లుగా విభించింది. ఒక్కదాంట్లో ఐదు చొప్పున నాలుగు గ్రూప్‌లను చేసింది. ఆతిథ్య దేశమైన టీమిండియా గ్రూప్‌లో పాకిస్థాన్ మాత్రమే పెద్ద జట్టు. కానీ, శ్రీలంక గ్రూప్‌లో ఆస్ట్రేలియా ఉండడంతో ఆ జట్టుకు కఠిన సవాల్ ఎదురవ్వనుంది. ఇక గ్రూప్ 3లో ఇంగ్లండ్, వెస్టిండీస్.. గ్రూప్ 4లో దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్ వంటి టెస్టు క్రికెట్ ఆడే జట్లు ఉన్నాయి.



గ్రూప్ -1 : భారత్, పాకిస్థాన్, నెదర్లాండ్స్, నమీబియా, యూఎస్ఏ.
గ్రూప్ -2 : శ్రీలంక, ఆస్ట్రేలియా, జింబాబ్వే, ఐర్లాండ్, ఒమన్.
గ్రూప్ -3 : ఇంగ్లండ్, వెస్టిండీస్, బంగ్లాదేశ్, నేపాల్, ఇటలీ.
గ్రూప్ -4 : దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, అఫ్గనిస్థాన్, యూఏఈ, కెనడా.

# స్పోర్ట్స్

## యాషెస్‌లో ఓ అరుదైన టెస్టు.. చరిత్రను తిరగరాసిన హెడ్, స్టార్క్..!



యాషెస్ సిరీస్‌లో కనీవినీ ఎరుగని అద్భుతం ఆవిష్కృతమైంది. పేసర్ల వికెట్ల వేటతో ఉత్కంఠ రేపిన పెర్త్ టెస్టు ఆశ్చర్యంగా రెండోరోజే ముగిసింది. తొలి రోజే 19 వికెట్లు పడడం ఒక రికార్డు అయితే.. ఆతిథ్య ఆసీస్ గెలుపొందడం మరో రికార్డు. మొత్తానికి యాషెస్ వందేళ్ల చరిత్రలోనే అరుదైన మ్యాచ్‌గా పెర్త్ టెస్టు పుస్తకాల్లోకెక్కింది. పేసర్లు వికెట్ల పండుగ చేసుకున్న చోట ఒకేఒక్కడు ఇంగ్లండ్ నుంచి విజయాన్ని లాక్కున్నాడు. తన అసాధారణ విధ్వంసంతో ఓపెనర్ ట్రావిస్ హెడ్ బంతితో చెమటలు పట్టించిన మిచెల్ స్టార్క్ చరిత్రను తిరగరాశారు. పెర్త్ మ్యాచ్‌లో బద్ధలైన రికార్డులేంటో చూద్దాం.. టెస్టు ఫార్మాట్లోని అతిపెద్ద సిరీస్‌లలో ఒకటైన యాషెస్ ఆరంభం 'నభూతో న భవిష్యత్' అనే చెప్పాలి. ఆసీస్ గడ్డపై సిరీస్ విజయంపై గంపెడు ఆశలతో విమానమెక్కి వచ్చిన బెన్ స్టోక్స్ బృందానికి పెద్ద షాక్ తగిలింది. తొలి రోజే 19 వికెట్లు పడడంతో మ్యాచ్ ఫలితం రెండు మూడు రోజుల్లోనే తేలిపోనుందనే అంచనాకు వచ్చారంతా. ఇంగ్లండ్ ఆటగాళ్లు, కంగారూ టీమ్‌లోని స్టార్లు అపసోపాలు పడ్డచోట ట్రావిస్ హెడ్ తుఫాన్ ఇన్నింగ్స్‌తో మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. ఇంగ్లీష్ బౌలింగ్ దళాన్ని కకావికలం చేసిన ఈ చిచ్చరపిడుగు 69 బంతుల్లోనే శతకంతో ఆసీస్ విజయంలో కీలకమయ్యాడు. అంతే.. రెండు రోజుల్లోనే మ్యాచ్ ముగిసి.. ఆతిథ్య ఆస్ట్రేలియా 1-0తో ఆధిక్యంలోకి వెళ్లింది. రికార్డుల విషయానికొస్తే.. ఐదోరోజులు రసవత్తర పోరాటం చూడాలనుకున్న అభిమానులకు పెర్త్ టెస్టు రెండో రోజే మ్యాచ్ ముగిసింది. ఇలా రెండురోజుల్లోనే ఫలితం తేలడం ఈ సిరీస్ వందేళ్ల చరిత్రలో ఇదే తొలిసారి. ఇదివరకూ 1921లో ట్రెంట్‌బ్రిడ్జ్‌లో మ్యాచ్ సైతం రెండు రోజుల్లోనే ముగిసింది. బంతుల పరంగానూ పెర్త్ టెస్టు రికార్డు పట్టేసింది. ఈ మ్యాచ్‌లో 847 బంతుల్లోనే మ్యాచ్ పూర్తైంది. యాషెస్ చరిత్రలో ఇంత తక్కువ బంతులు వేయడం ఇది మూడోసారి మాత్రమే. 1888లో ఇంగ్లండ్ గడ్డపై 788 బంతుల్లోనే మ్యాచ్ ముగియగా.. 1894-95 సిడ్నీలో 911 బంతుల్లోనే విజేత ఎవరో తేలిపోయింది.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.